

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 18-7-2025 పేజీలు: 23


# నగరంలో మరో కిడ్నీ రాకెట్ బాగోతం?



- విచారణలో పోలీసుల నిర్లక్ష్యం
- పోలీసుబాస్‌కే తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులు..!!
- కిడ్నీ రాకెట్ కేసులో తాజాగా చీటింగ్ కేసు నమోదు..?
- ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ఓ అజ్ఞాత వ్యక్తి
- డాక్టర్ పేరుతో కిడ్నీ రాకెట్ నడుపుతున్న వ్యక్తి..!
- 15 రోజుల తర్వాత కిడ్నీ రాకెట్ తూచ్ అంటూ పోలీసు ప్రెస్ నోట్..!!
- ఫోర్త్ టౌన్ పోలీసుల తీరుపై సంచలన ఆరోపణలు.!!
- సీరియస్ గా స్పందించిన సీపీ
- పూర్తిస్థాయి విచారణకు ఆదేశం
- కీలక నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు




2వ పేజీలో

### జీవీఎంసీకి జాతీయస్థాయి

# స్వచ్ఛ పురస్కారం



- సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీకి ప్రథమ స్థానం
- ఢిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేయర్ పీలా

**విశాఖపట్నం, జూలై 17: మేజర్ న్యూస్:** స్వచ్ఛభారత్ మిషన్ 2.0 కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024 గాను జాతీయ స్థాయి స్వచ్ఛ పురస్కారాన్ని జీవీఎంసీ దక్కించుకుందని, ఈ పురస్కారం సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో ప్రథమ స్థానంగా జీవీఎంసీకి అవార్డు దక్కిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఢిల్లీ నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ 2024 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ (తరువాయి 2వ పేజీలో)

### బృహత్ ప్రణాళిక పై సలహాలు సూచనల స్వీకరణకి

# రెండవ రోజూ విశేష స్పందన



- భారీగా వచ్చిన వినతులు
- పలు సూచనలు చేసిన ప్రజా ప్రతినిధులు

**విశాఖపట్నం, జూలై 17: మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ రూపొందించిన బృహత్ ప్రణాళిక - 2041 పై సలహాలు, సూచనల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వరుసగా రెండో రోజు జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున నగర వాసులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మాస్టర్ ప్లాన్ పై పలు సూచనలు చేసి, వినతులు సమర్పించారు. వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం లోని 3 వ అంతస్తు సమావేశ మందిరం లో జరిగిన కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్ స్వయంగా పాల్గొని మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలను స్వీక రించారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తూర్పు ఎమ్మెల్యే వెల గపూడి రామ కృష్ణబాబు నెల్లిమర్ల లోకం నాగమాధవి , మాజీ ఎమ్మెల్సీ బు ద్ద నాగ జగదీష్‌లతో పాటు పలువురు నగర ప్రజలు, తమ పరిధిలోని మా స్టర్ ప్లాన్ పై పలు సూచనలు, సలహాలు సమర్పించారు. (తరువాయి 6వ పేజీలో)

### నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా

# అడుగులు వేయాలి



- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

**అనకాపల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అధికారులు అడుగులు వేయాలని, ఎస్సీ అట్రాసిటీ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు శ్రీ వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ షెడ్యూల్డు కులాల సాంఘిక, ఆర్థిక, అభివృద్ధిలో విశేష కృషి చేస్తోందని చెప్పారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. (తరువాయి 7వ పేజీలో)

# డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు

### 61 మంది డిఎస్పీలకు ప్రమోషన్లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ పోలీసు శాఖలో పనిచేస్తున్న సీనియర్ అధికారులకు ఎట్టకేలకు ప్రమోషన్ వచ్చింది. గత కొన్నేళ్లుగా విశాఖపట్నం పరిధిలో పనిచేస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచుతూ కింద స్థాయి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న సీనియర్లకు ప్రమోషన్ రావడం పట్ల పలువురు పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 61 మంది డిఎస్పీలకు ప్రమోషన్లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో పలువురు డిఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి ఇందులో గ్రూప్ వన్ లో పోలీసు శాఖలో చేరి డిఎస్పీ ల నుండి అడిషనల్ ఎస్పీ గా పదోన్నతులు పొందారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు మేరకు విశాఖలో వివిధ కేడర్ లో డిఎస్పీ లుగా పని చేసిన అధికారులకు అడిషనల్ ఎస్పీ లుగా గుర్తింపు పొందారు.విశాఖ కమిషనరేట్ పరిధిలో పని చేసిన వారికి అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్లు రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ప్రమోషన్లు వచ్చిన వారిలో చుక్క శ్రీనువాసురావు, సిహెచ్ వివేకానంద, అన్నెపు నరసింహామూర్తి, రామచంద్రరావు, హర్షిత,బి సునీల్, వాసు దేవ్ లు ఉన్నారు.ఈ అధికారులు విశాఖ లో పని చేసారు. కొందరు (తరువాయి 7వ పేజీలో)

# నగరంలో మరో కిడ్నీ రాకెట్ బాగోతం?

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

మరోసారి విశాఖ పోలీసుల నిర్లక్ష్య వైఖరి వెల్లడయ్యింది. సీరియస్ కేసుల పై సరిగా స్పందించకుండా మెతక వైఖరి ప్రదర్శిస్తూ పోలీసు శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు. పోలీసులు విధులలో నిర్లక్ష్యం వహించరాదని విశాఖ సిపి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఆయన మాటను ఎవరూ పట్టించుకోవడం లేదు. చివరికి చిన్న చిన్న కేసులు విషయంలో కూడా పోలీసుల అశ్రద్ధను చూపిస్తూ వస్తున్నారు. సుమారుగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఇదే పరిస్థితి కనిపిస్తుంది.తాజాగా ఓ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో పోలీసులు చూసి చూడనట్లు వదిలేయడంతో ఆ వ్యవహారంలో నిందితులు తప్పించుకునే అవకాశం కల్పించినట్లు అయ్యింది!!గతంలో కూడా విశాఖలో కిడ్నీ రాకెట్ వ్యవహారాలు బయటపడ్డాయి. అప్పుడు దానికి సంబంధించిన కేసుపై విచారణ చేపట్టి నిందితులు పై కేసులు నమోదు చేయడం జరిగింది.

వారిపై చర్యలు తీసుకోవడం కూడా జరిగింది.మళ్లీ అదే వ్యవహారం తెర పైకి వచ్చింది.గత జూన్ నెల 30 న ఏలూరు కి చెందిన ఇద్దరు వ్యక్తులు విశాఖలో అక్కయ్యపాలెం వద్ద గల ఒక హొటలలో దిగడం జరిగింది.కిడ్నీ అమ్మేయడానికి ఇక్కడికి వచ్చినట్లు వాళ్ల సంభాషణ ద్వారా తెలుసుకున్న ఆ హొటల్ సిబ్బంది వెంటనే స్థానిక ఫోర్త్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.వెంటనే పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కిడ్నీ అమ్మేయడానికి విశాఖ వచ్చినట్లు తెలుసుకొని తర్వాత మరింత విచారణ చేపట్టారు.అయితే ఈ విషయంలో వారిద్దరికీ కౌన్సిలింగ్ చేసి తిరిగి పంపించడం జరిగింది. తిరిగి 15 రోజుల తర్వాత మీడియాకి చిన్న వాట్సాప్ మెసేజ్ ద్వారా ఈ కేసు గురించి వెల్లడించడం జరిగింది.ఇక్కడే అన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.వారిద్దరిని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించకుండా ఈ విషయాన్ని సిపి దృష్టికి తీసుకు వెళ్లకుండా కౌన్సిలింగ్ చేసి తిరిగి పంపించడం సందేహం వ్యక్తం కాగా,ఈ విషయాన్ని 15 రోజుల తర్వాత మీడియా తెలియజేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది.ఈ కేసులో అసలు ఏం జరుగుతుంది అనే విషయంలో స్పష్టత లోపించింది.పోలీసులు ఏవైనా రహస్యాలను దాస్తున్నారా లేదా నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా అనే కోణంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.15 రోజుల తర్వాత సిపి దీనిపై స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడంతో విషయం మరొకసారి తెరపైకి వచ్చింది. అసలు ఈ 15 రోజులలో ఏం జరిగింది,పోలీసులు ఏం చేశారు,వారి విచారణలో ఏం తెలుసుకున్నారు,ఎవరిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు అన్నదే ప్రశ్నగా మారింది.ఇక అసలు విషయానికి వస్తే జూన్ 30న ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, గురయ్యా పాలేనికి చెందిన కట్టా రంగబాబు (36), చిల్లు ముంత యేసు రాజు ( 30) అనే ఇద్దరు స్నేహితులు విశాఖ రావడం జరిగింది.ఇక్కడ అక్కయ్యపాలెం లోని ఒక హొటల్లో దిగడం జరిగింది.రంగబాబు తాను వ్యాన్ కొనదలచి విశాఖకు రావడం జరిగిందని తన స్నేహితుడు యేసు రాజుకు తెలియజేయడం జరిగింది.

అయితే రంగబాబు ప్రవర్తన పై అనుమానాలు వ్యక్తం కావడంతో ఎస్ రాజు గట్టిగా ప్రశ్నించడం జరిగింది. తన ఇంట్లో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తప్పనిసరి తన కిడ్నీల అమ్మేందుకు విశాఖ రావడం జరిగిందని రంగబాబు స్పష్టం చేశాడు. వీరి మాటలను విన్న హొటల్ సిబ్బంది వెంటనే స్థానికపూర్చటం పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే పోలీసులు వచ్చి వీరిద్దరిని స్టేషన్ కు తీసుకువెళ్లడం జరిగింది.పోలీసుల విచారణలో ఆర్థిక కారణాలవల్ల రంగబాబు కిడ్నీ అమ్మ ఎందుకు విశాఖ వచ్చినట్లు పోలీసులు తెలుసుకున్నారు.

అయితే వీరు ఎవరిని సంప్రదించారు ఎలా వచ్చారు అనేది తెలుసుకునే ప్రయత్నం చేశారు.అటువంటి అనుమానం లేని లేకపోవడంతో, వీరంతటే వీరే కావాలని కిడ్నీ అమ్మడానికి ఇక్కడికి వచ్చినట్లు తెలుసుకొని వీరికి గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి ఏలూరుకి పంపించడం జరిగింది. అప్పుడే దీనిపై మీడియాలో కూడా వార్తలు రావడం జరిగింది. అయితే ఇక్కడ మరోక ట్విస్ట్ ఏంటంటే ఈ సంఘటన గత జూన్ 30న జరిగితే ఇదంతా జరిగింది విచారించింది ఈనెల 13వ తేదీన అని పోలీసులు తెలియజేయడం పలు అనుమానాలకు తావిచ్చినట్లయింది.

## ఎవర్నో కాపాడేందుకు ప్రయత్నం ?..

ఈ కేసులో పోలీసులు ఎవరినో కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత జూన్ 30న వారిద్దరిని అదుపులో తీసుకున్నప్పుడే విచారణలో ఆ ఇద్దరు పూర్తి వివరాలు వెల్లడించినట్లు తెలుస్తుంది.కానీ పోలీసులు ఈ విషయాన్ని సిపి దృష్టికి రాకుండా చేసి ఇదేదో చిన్న కేసుగా పరిగణించి వారిద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పంపించడం జరిగింది.పూర్తిస్థాయిలో విచారణ జరిగినప్పుడు స్పష్టమైన వివరాలు వెల్లడై ఉంటాయి.విచారణలో తీరును అసలు విషయాలను పక్కనపెట్టి ఈ కేసును క్లోజ్ చేసేయాలని పోలీసుల భావించడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కేసులో విశాఖకు సంబంధించి పెద్ద తలకాయలు ఉన్నట్లు ప్రచారం అయితే జరుగుతుంది. ఈ విషయంలో పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారినట్లు కూడా పలువురు వ్యాఖ్యలు ఇస్తున్నారు. ఇంతకు ఎవరిని కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారు అనేది పోలీసుల స్పష్టత ఇవ్వాలని పలువురు చెబుతున్నారు. నిష్పక్షపాతంగా ఈ కేసు పై పోలీసులు విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఎవరా ! డాక్టర్ ఆనంద్ ?..

ఈ కిడ్నీ రాకెట్ వ్యవహారం డాక్టర్ ఆనంద్ అనే వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. కిడ్నీ అమ్మాలని ప్రయత్నించిన రంగ బాబుకు ఫేస్బుక్ ద్వారా ఆ డాక్టర్ పరిచయం అయినట్లు పోలీసు విచారణలో వెల్లడిచ్చినట్లు కూడా తెలుస్తుంది. ఈ విషయాలు ఏమి పోలీసులు బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడ్డారు. డాక్టర్ గా చెప్పబడుతున్న వ్యక్తి ట్రాప్ తో కిడ్నీ అమ్మేందుకు రంగబాబు సిద్ధపడినట్లు తెలుస్తుంది. రంగబాబు కు డాక్టర్ ఆనంద్ గా ఫోన్ లో పరిచయమైన ఆ అజ్ఞాత వ్యక్తి కిడ్నీకి ఇంత అమౌంట్ వస్తదని ఆశ చూపడంతో రంగబాబు ఇంకా ఎటువంటి ఆలోచనలు లేకుండా విశాఖ రావడానికి సిద్ధపడటం జరిగింది. విషయం సిపి దృష్టికి రావడంతో సిపి ఆదేశాలతో అజ్ఞాత వ్యక్తి డాక్టర్ ఆనంద్ పై ఎఫ్ఐఆర్, చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగింది.అజ్ఞాత వ్యక్తి ఫోన్ నెంబర్ సిడిఆర్ తో పాటు, యేసు రాజు,రంగబాబు కాల్ డేటా విశ్లేషణ చేస్తున్నారు. అసలు ఈ అజ్ఞాత వ్యక్తి ఎవరు అనగానే 15 రోజుల తర్వాత విచారణ చేపట్టారు.

## స్టేట్మెంట్ రికార్డు చేయని పోలీసులు..?

రంగబాబు కిడ్నీ అమ్మకం విషయం లో పోలీసులు స్టేట్మెంట్ రికార్డు చేయకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎవరి ప్రమేయం లేకుండా రంగబాబు ఏలూరు నుంచి విశాఖ వరకు వస్తాడా అన్న సందేహం నెలకొంది.కిడ్నీ వ్యవహారంలో పెద్ద విశాఖ కేంద్రంగా నడుస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి గతంలోనూ విశాఖ కేంద్రంగా కిడ్నీ రాకెట్ వ్యవహారాలు కొనసాగాయి. డాక్టర్లతో పాటు బ్రోకర్ల పాత్ర నిర్ధారణ అయ్యింది. అప్పటి ఆ వ్యవహారంలో ఆసుపత్రులను అధికారులు సీజ్ చేయడం జరిగింది.

## తాజా కేసులో నిందితులను అరెస్టు చేస్తారా ?...

తాజా కేసులో నిందితులను అరెస్టు చేస్తారా అనే సందిగ్ధత నెలకొంది.

రంగబాబును విచారించే క్రమంలో పోలీసుల పాత్ర పై అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.కనీసం స్టేట్మెంట్ రికార్డ్ చేయకుండా ఎందుకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేసారన్న దానిపై ప్రశ్నలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలు విచారణ జరిపించి నిందితులను అరెస్టు చేసే అవకాశం ఉందా అనేదే ప్రశ్నగా మారింది.

## మూడుసార్లు హొటల్ బుక్ చేసిన అజ్ఞాతవాసి..?

ఇప్పటివరకు మూడుసార్లు అక్కయ్యపాలెంలో గల హోటల్ గదిని అజ్ఞాత వ్యక్తి డాక్టర్ ఆనంద్ బుక్ చేసినట్టు తెలుస్తుంది. జనవరి 27న హొటల్ కు కాల్ చేసి ముగ్గురు వ్యక్తులు వస్తారని అజ్ఞాత వ్యక్తి సమాచారం ఇవ్వడం జరిగింది.28, 29,30 తేదీల్లో ఒడిస్సా కు చెందిన ముగ్గురు వ్యక్తులు హొటల్ గదిలో దిగడం జరిగింది. 30వ తేదీ అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా ఆ ముగ్గురు వ్యక్తులు ఆ హొటల్ గదిని ఖాళీ చేసి వెళ్లిపోయారు.

హొటల్ బిల్లు చెల్లించకపోవడంతో అజ్ఞాతవాసి డాక్టర్ ఆనంద్ కు హొటల్ యాజమాన్యం కాల్ చేసిన ఆ వ్యక్తి స్పందించలేదు.మళ్లీ మే 16 న కాల్ చేసి గది రిజర్వ్ చేయాలని చెప్పడం జరిగింది. 17వ తేదీ వరకు వేచి చూసిన హొటల్ యాజమాన్యం తర్వాత క్యాన్సిల్ చేయడం జరిగింది.మళ్లీ జూన్ 29న హొటల్ కు కాల్ చేయడంతో 30న హొటల్ గదికి వచ్చిన రంగబాబు, యేసు రాజు రావడం జరిగింది. ఈ క్రమంలోనే కిడ్నీ అమ్మకం కోసం మాట్లాడుకుంటుండగా అనుమానం వచ్చి పోలీసులకు హొటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.

## అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం..



కిడ్నీ రాకెట్ వ్యవహారానికి సంబంధించి విచారణలో పోలీసులు దూకుడు పెంచినట్లు సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.కిడ్నీ అమ్మకానికి ఇద్దరు స్నేహితులు మాట్లాడుతుండగా మాకు సమాచారం వచ్చిందని, హొటల్ గదిలో ఇద్దరు స్నేహితులు దిగారని, కొన్ని రోజులుగా ఈ కేసు పై విచారణ చేస్తున్నామని వెల్లడించారు.ఈ కేసులో అమ్మే వాడు ఉన్నాడు.. కొనుగోలు చేసే వ్యక్తి, బ్రోకర్ ఎవరనేది తెలాల్సి ఉందని చెప్పారు.డాక్టర్ గా ఓ వ్యక్తి పరిచయం చేసుకున్నాడని తెలిసిందని,మెసేజ్లు కూడా గుర్తించామని తెలిపారు. డాక్టర్ ఒడిస్సా కు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకున్నాడని వివరించారు.డాక్టర్ ఎవరు..? హాస్పిటల్ ఎక్కడ అనేది కూడా తెలియాల్సి ఉందన్నారు. డాక్టర్ గా చెప్పుకుంటున్న వ్యక్తిని ట్రేస్ చేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఆ అజ్ఞాత వ్యక్తి పట్టుబడితే కేసులో మూలాలు తెలుస్తాయని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

**- డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, సీపీ**

(మొదటి పేజీ తరువాయి)

# స్వచ్ఛ పురస్కారం

మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ తో కలిసి సఫాయి మిత్ర సురక్షిత షెహర్ క్యాటగిరిలో ప్రథమ స్థానం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక క్యాటగిరిలో ప్రథమ స్థానం గా జాతీయ స్థాయి అవార్డు దక్కడం విశాఖ నగరానికి ఎంతో గౌరవం అని, ఈ పురస్కారాన్ని జీవీఎంసీ దక్కించుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ ఘనత ముఖ్యంగా సఫాయి కార్మికులకు, సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, నివాసిత సంక్షేమ సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు,జీవీఎంసీ యంత్రాంగ అధికారులకు, ఉద్యోగులకు ఈ గౌరవం దక్కుతుందన్నారు. ఈ




అవార్డు సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అవార్డు సాధనకు కృషిచేసిన జీవీఎంసీ యంత్రాంగం తరపున జీవీఎంసీ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో కూడా విశాఖ నగరం ఉత్తమ పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు సూచించడమైనదని మేయర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ పరిశుభ్ర నగరాల పోటీలలో విశాఖ నగరం ఎప్పుడు దేశంలోనే పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకుంటుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో కూడా జాతీయస్థాయిలో సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో ప్రథమ స్థానం గా జీవీఎంసీ అవార్డును దక్కించుకోవడం ఆనందంగా ఉందని, ఇది ప్రజా సహకారంతో, జీవీఎంసీ యంత్రాంగ కృషితో, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ పురస్కారం జివిఎంసి దక్కించుకుందని, జాతీయస్థాయి లో ఈ అవార్డు పొందడం ఎంతో సంతోషదాయకమని, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కమిషనర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో కూడా ఉత్తమ పరిశుభ్ర నగర ఖ్యాతిని జీవీఎంసీ దక్కించుకుంటుందని, అందుకు జీవీఎంసీ యంత్రాంగం సిద్ధంగా ఉందని కమిషనర్ ఈ సందర్భంగా పత్రికా ప్రకటన ద్వారా ఢిల్లీ నుండి తెలిపారు. ఈ అవార్డు స్వీకరణ కార్యక్రమం లో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ప్రధాన ఇంజనీర్ పల్లమరాజు పాల్గొన్నారు.




## అక్రమ మద్యం వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు

: డీఎస్పీ విష్ణు స్వరూప్



**పరవాడ, జూలై 17, మేజర్‌న్యూస్:** పరవాడ సబ్ డివిజన్ పరిధిలో గల పరవాడ మండలంలో మద్యం వ్యాపారులు అక్రమ మద్యం వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని డిఎస్పి విష్ణు స్వరూప్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో పరవాడ మండలంలో గల మద్యం వ్యాపారులతో ప్రత్యేక సమావేశమును నిర్వహించారు .ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ నిబంధనలు మేరకే షాపులలో మద్యం అమ్మకాలు కొనసాగాలని వాటి వెనక, వాటి ప్రక్కన మద్యం తాగేందుకు ఎటువంటి ఏర్పాట్లు చేయరాదని ఆదేశించారు. మండలంలో అక్రమ బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలని ఎక్కడ అక్రమంగా మద్యం దొరికిన సంబంధిత మద్యం దుకాణం యజమానిపై కఠిన చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. నకిలీ మద్యం వెలిగి చూసిన తర్వాత పోలీసులు హెచ్చరికలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పరవాడ మండలంలో ప్రతి మద్యం షాపు కూడా భార్ అండ్ రెస్టారెంట్‌గా మారి అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్న ఇప్పటివరకు నోరు మెదపని అధికారులు అక్రమ మద్యం అమ్మకాల చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అనడం , ఇకపై ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మకాలు జరగరాదని ఆదేశించడం వెనుక అక్రమ మద్యం అమ్మకాలపై వరస కథనాలే కారణం.గత కొన్ని రోజులుగా పరవాడ మండలంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతూ బ్రాందీ షాపులే రెస్టారెంట్లుగా మారగా మరోవైపు అనేక దాబాలు కూడా అక్రమ మద్యం తాగే వారితో నిండిపోయి ఉండేవి. హఠాత్తుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మద్యం వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేయడంతో ఇప్పటికైనా బెల్టు షాపుల బెల్టును పోలీసులు నిరుపదల చేస్తారా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విచ్చలవిడి మద్యం అమ్మకాలను అడ్డుకునేందుకు పోలీస్ అధికారులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు కూడా సహకరిస్తే అమలు జరిగి తీరుతుందని ఆశిద్దాం.

# బూటక ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి

- మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- తారువలో మండల వైసీపీ విస్తృత స్థాయి సమావేశం





**దేవరాపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** బూటక హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి 2029లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామంలో గురువారం మండల వైసిపి విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బూడి మాట్లాడారు. అధికారం కోసం మోసపూరితమైన హామీ ఇచ్చి నేటికీ 14 నెలలు గడుస్తున్న పెంచిన పింఛన్ తప్ప మిగతా పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు.చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' అనే కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లేందుకు వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని ముత్యాల నాయుడు పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రజల్ని మోసం చేయడం ఇది మొదటి సారి కాదని, ఎప్పుడు గెలిచినా ఇలాగే చేస్తాడని విమర్శించారు. నేడు కూడా ఉచిత పథకాలు ఇస్తామని గొప్పలు చెప్పి చేసిందేమీలేదని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు మరిచిపోయారని, ప్రశ్నించే పవన్ కల్యాణ్ కనిపించడం లేదని తెలిపారు. ఇచ్చిన హామీలను చేయాలని ప్రజలే డిమాండ్ చేస్తున్నారన్నారు. రైతులకు పెట్టుబడులు పెట్టే సమయం ఆసన్నమైదని, వారికి ఆర్థిక సహాయం కింద ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మహిళలకు పైసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఇంకా అమలుల్లోకి రాలేదని తెలిపారు. జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అన్ని పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. రైతు భరోసా పథకాన్ని దుక్కులు దున్నే సమయంలోనే రైతులకు అందజేశారని, అన్నారు. సీఎం చంద్రబాబునాయడు ఇచ్చిన హామీలపై ప్రజలతో క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయించి ప్రజలకు వారి పథకాల మోసాలను వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం, సర్పంచ్ కర్రి సూరి నాయుడు, వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరదపురెడ్డి లలితానాయుడు, వైస్ ఎంపీపీ పంచాడ సింహాచలం నాయుడు, డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, బండారు దేముడు నాయుడు, ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ, పార్టీ ప్రధాన కార్యదర్శి గూడుపు రాము, కె.వి రమణ పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడిగా కోమటి శంకర్రావు



**రావికమతం, జూలై 17, మేజర్‌న్యూస్:** మండల టిడిపి అధ్యక్షుడిగా కోమటి శంకర్రావు ను నియమిస్తూ పార్టీ పరిశీలకులు సూర్యనారాయణ గురువారం రాత్రి ప్రకటించారు. స్థానిక గెంజివారి రామాలయంలో గురువారం మండల టిడిపి పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ పరిశీలకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా పార్టీ కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం శంకర్రావు పేరును ఖరారు చేస్తూ ప్రకటించారు. అధిష్టానానికి ఈ సమాచారం పంపుతానని చెప్పారు. అంతకుముందు పూర్వపు పార్టీ అధ్యక్షుడు కొండనాయుడు మాట్లాడుతూ రానున్న ఏడాది కాలంలో స్థానిక సంస్థలఎన్నికలు ఉన్నందున వర్గ విభేదాలకు స్వస్తి పలికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడును కూడా ఏకగ్రీవంగా నిర్ణయించాలని తెలిపారు. ఈ పదవికి నలుగురు పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ అత్యధిక కార్యకర్తల అభిప్రాయం మేరకు కోమటి శంకర్రావు ను పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు ప్రకటించారు .

# ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారు



**సబ్బవరం, జూలై 17, మేజర్ న్యూస్ూ:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం సర్వేనెంబర్ 277లో ప్రభుత్వ బంజరి భూమి సుమారు 9ఎకరాలు ఉన్నది. ఒక వ్యక్తి ఆ భూమిలో మామిడి తోట వేశారు. సుమారు 4-5 రోజుల నుండి రాత్రిపూట ఆ మామిడి తోటలో గ్రావెల్ మట్టి వేసి ఫ్లాట్ వేయుటకు ఉపయోగిస్తున్నారు. అక్కడ ఉన్న గెడ్డవాగును కూడా గ్రావెల్ మట్టితో కప్పివేశారు.

ఆ వ్యక్తి వద్దకు ఆర్ .ఐ. వీరయ్య వెళ్లి అడుగగా ఆ వ్యక్తి నావద్ద రికార్డు ఉన్నదని చెప్పారు. ఆర్ ఐ రికార్డు పట్టుకుని మీరు తాహశిల్దార్ ఆఫీస్ వద్దకు రమ్మని చెప్పడం జరిగింది. ఆ భూమిలో ఎటువంటి పనులు చేసిన చట్ట ప్రకారంగా చర్య తీసుకుంటామని ఆ వ్యక్తిని హెచ్చరించారు.

అంతేకాకుండా 271 సర్వే నెంబరులో కళాకారుల కాలనీ దగ్గర పది సెంట్లు చొప్పున నలుగురు వ్యక్తులు రేకుల షెడ్లను వేసి ఆక్రమించుకున్నారు. ఈ విషయం పైన ఆర్ ఐ కి చెప్పడం జరిగింది. రెవెన్యూ సిబ్బంది పట్టించుకోకపోవడం చేత ప్రభుత్వ భూములు కబ్జా కి గురవుతున్నాయి.



# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి
- ప్రమాణ స్వీకారం చేసిన ములకలాపల్లి, ఎం, అలమండ పిఎసిఎస్‌ల అధ్యక్షులు




**దేవరాపల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** సహకార సంఘాలు బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని ములకలాపల్లి, ఎం.అలమండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) నూతనంగా ఎన్నికైన త్రిసభ్య పాలకవర్గ సభ్యులు గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతంగా సాగింది. ములకలాపల్లి పీఏసీఎస్ ఛైర్మన్‌గా చామంతుల సన్యాసిరావు (బాలు), డైరెక్టర్లుగా రొంగలి గోవిందరావు, బోకం సోమేశ్వరరావులు, ఎం.అలమండ పీఏసీఎస్ ఛైర్మన్‌గా గొర్లి గోవింద, డైరెక్టర్లుగా యాళ్ల అప్పలనాయుడు, బొడ్డు వెంకటరావులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారందరినీ ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ములకలాపల్లి పిఏసిఎస్ లో గోడౌన్, ప్రహరీ నిర్మాణం సహా మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాల్సిందిగా పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సంబంధిత శాఖ మంత్రికి అంశాన్ని వివరించి నిధుల కోసం అనుసంధానం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, కార్యదర్శి దొగ్గ దేముడునాయుడు, రైవాడ జలాశయ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కోమార బాబురావు, కిల్లి గోవింద, చల్లా నానాజీ, సోమిరెడ్డి గోవింద, రెడ్డి బలరాం, బీజేపీ మండల అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ), జిల్లా తెలుగు యువత కార్యదర్శి గర్రెడ్డి కొండలరావు (జికే), పెనగంటి సింహాచలం నాయుడు, లెక్కల సత్యనారాయణ, అల్లు శ్రీనివాసరావు, తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ జీవితం గొప్పది.. ప్రశాంతమైనది



**బొబ్బిలి, జూలై 17: మేజర్ న్యూస్:** ఆమె ఆ గ్రామపంచాయితీ ప్రధమ పౌరురాలు,గ్రామ సర్పంచ్ చదువు ఇంజనీరింగ్, ఉద్యోగం సాఫ్ట్వేర్ ఉద్యోగం,అంత పెద్ద విలాసవంతమైన జీవితం ఆమెకు తృప్తిని ఇవ్వలేదు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధించవచ్చని భావించింది.అందుకు శ్రమైక జీవన సౌందర్యమే గొప్ప జీవితంగా భావించి స్వంత గ్రామ ప్రజల ఆధారాభిమానాలుతో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కమ్మవలస గ్రామ సర్పంచ్ గా గ్రామాధికారం లో వుంటూ గ్రామీణ ప్రజల అహారోత్పత్తి వ్యవసాయం శ్రమ సౌందర్యాన్ని పొందుతూ పంచాయితీ ప్రజల వ్యవసాయ పనుల్లో స్వయంగా పాల్గొని గ్రామీణ వ్యవసాయ ప్రజలకు గౌరవాన్ని నింపిన మహిళే "కమ్మవలస సర్పంచ్ పిల్లా వసుందర. ఆమె భర్త ఉన్నత విద్యావంతుడు అయినప్పటికీ స్వగ్రామంలో వ్యవసాయ వృత్తి ని గౌరవంగా భావించినందున గ్రామీణ జీవనంపై మక్కువ పెంచుకున్న వసుందర గ్రామీణ ప్రజాజీవనానికి, వ్యవసాయానికి గౌరవ సూచకంగా ఆమె సాగుతున్నది. గురువారం తన గ్రామంలో వ్యవసాయ పనుల తీరుతెన్నులు, వ్యవసాయ అవసరాలు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు స్వయంగా తెలుసుకొని ప్రభుత్వ పరంగా వ్యవసాయానికి, రైతులు, రైతు కూలీలకు అందవవలసిన సహాయం గురించి తెలుసుకున్నారు. తన పంచాయితీ పరిధిలో వ్యసాయానికి, రైతులకు అందవలసిన సహాయం పై ఉన్నత విద్యావంతురాలైన ఆమె ప్రణాళికలు తయారుచేసుకొని సహాయ పడుతున్నారు. తన పంచాయితీలో ప్రజల మౌలిక అవసరాలైన, తాగునీరు, రోడ్లు, కాలువలు, గ్రామ, వ్యవసాయ విద్యుత్, పారిశుధ్యం, ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఆరోగ్యం తదితర సేవలు ప్రజలకు అందుబాటుకోసం కృషి చేస్తున్నారు. పల్లె జీవితం సుందరమైనది అని నిరూపించారు. అన్ని గ్రామాలలో వసుందర లాంటి గ్రామ సర్పంచులు గ్రామాలను తయారు చేసి గ్రామీణ జీవితం గొప్పది ప్రశాంతమైనది నిరూపించాలి. సర్పంచ్ వసుందర అభినందనీయురాలు.

## ఆనవరం గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు



**బాడంగి, జూలై 17, మేజర్ న్యూస్:** మండలంలోని ఆనవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "సుపరిపాలన - తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చక్కగా తీసుకెళ్లాలని, ప్రతి బూత్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బూత్ ఇన్చార్జ్ లకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసినటువంటి సంక్షేమ పథకాలు అయినా ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పింఛన్ల పెంపు తల్లికి వందనం ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి కరపత్రాలను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ నాయుడు మండల స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు. వారు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పరిపాలనలో




## అభివృద్ధి పనులు పరిశీలన చేసిన కేంద్ర బృందం



**బాడంగి, జూలై 17, మేజర్ న్యూస్:** లక్ష్మీపురం, పెద్దపల్లి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఉదయం కేంద్ర బృందం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా , గ్రామీణ అభివృద్ధి శాఖ, ఉపాధి హామీ పనులు తదితర విభాగాల పరిధిలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని, నాణ్యతను పరిశీలించి సమీక్షించారు కేంద్ర బృందం నాయకత్వంలో సభ్యులైన నాతూ సెంగ్, సునీల్ బంటా, వారితో పాటు విజయనగరం డిడబ్ల్యూఎంఏ డిబిటి మేనేజర్ ఆసిన్, డి ఆర్ డి ఎ,డి పి యం,బి.వి.వి.ఎస్. మూర్తి, బాడంగిఇన్చార్జి ఎంపీడీవో శ్రీలత ఇఓపి అండ్ ఆర్డిఓ పి దేవకుమార్ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతమ్మ ఎంపీటీసీ పాలవలస గౌరు పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ఎ. పోలమ్మ, ఏపీవో కే సాయిరాం వెలుగు ఏపిఎం రత్నకుమార్ హౌసింగ్ ఏఈ పైడితల్లి గ్రామ కార్యదర్శులు తదితర అధికారులందరూ కలిసిలక్ష్మీపురం గ్రామంలో: డ్రైనేజీలు, బీటీ రోడ్లు, పచార్లు, సి సి రోడ్లు, డబ్ల్యు బి ఎం రోడ్లు, పెద్ద పల్లిగ్రామంలో: డ్రైనేజీలు, ఎం ఐ ట్యాంక్, వానపునులు, సిసి రోడ్ల నిర్మాణం, పశువుల సాలలు తదితర గ్రామస్థాయిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పురోగతిని సమీక్షించి రికార్డులను తనిఖీ చేశారు

## ఖరీఫ్‌లో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



**చీపురుపల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ పంటలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల పై చీపురుపల్లి మండలం ప్రధాన కేంద్రంతో పాటు అలజంగి రైతు సేవా కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారుమడి యాజమాన్యం, మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యం, సంరక్షణ గురించి రైతులకు జిల్లా శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ కె భారతి వివరించారు. యాజమాన్యంలో భాగంగా కార్బోఫర్మ్ 3 జి గులుకులు కేజిన్నర 5 సెంట్లు నారుమడికి నారు తీసే వారం రోజులు ముందుగా వేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ సూర్య కుమారి మాట్లాడుతూ పచ్చి రొట్టి ఎరువులు, వాటి ఆవశ్యకతతో పాటు నవధాన్యాలు భూములకు చేసే మేలు గురించి రైతులకు తెలియజేశారు. పంటల బీమా కింద పథకం కింద వరి పంట ఎకరానికి రూ.200 ఆగస్టు 15 లోపు సి ఎస్ సి ద్వారా పే చేయాలని ఆమె రైతులకు సూచించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని కె గోవిందమ్మ మాట్లాడుతూ రైతుల తప్పనిసరిగా 24 గంటల ముందు సుడోమోనాస్ 8 గ్రాములు, లేక కార్బన్డిజం ఒక గ్రాము కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి విధిగా చేసుకోవాలని సూచించారు. దీనివలన పంటకు 20 నుంచి 25 రోజులు వరకు తెగులు ఆశించకుండా ఉంటుందని వివరించారు. శిక్షణ లో వ్యవసాయ అధికారిని పి నిర్మల, ఏఈఓ లు టి వాసు బాబు, డి ప్రసన్న గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు.. ఇదే.. స్ఫూర్తితో సమష్టిగా పని చేయాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, జూలై 17, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ నీ జిల్లా పోలీసు కార్యాలయంలో జూలై 17న మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛాలను, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - సంవత్సర కాలంలో జిల్లా పోలీసులు చాలా కష్టపడి, అంకిత భావంతో విధులను నిర్వహించి జిల్లా ప్రతిష్టను ఇనుమటింపజేసారన్నారు. జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమర్ధవంతంగా పని చేయడం వలన రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. ఇటీవల ఐవిఆర్ కాల్స్ తో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల పనితీరు గురించి సర్వే చేయగా మహిళలకు భద్రత కల్పించడంలోను, గంజాయి నియంత్రణలోను మన జిల్లా ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అందించిన చక్కని పనితీరు కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. జిల్లాలో గంజాయిని సమర్ధవంతంగా నియంత్రించగలిగామని, మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పం' కార్యక్రమంను చేపట్టి యువతను, ప్రజలను ఆలోచింపజేయ గలిగామన్నారు. మాదక ద్రవ్యాలు, రోడ్డు సేఫ్టీ, మహిళల భద్రత, సైబరు సేఫ్టీ పట్ల 'సంకల్ప రథం'తో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, మంచి ఫలితాలు సాధించామన్నారు. పోక్సో కేసుల్లో నిందితులకు కేసు నమోదైన ఆరు మాసాల్లోనే శిక్షలుపడే విధంగా చర్యలు చేపట్టి, మహిళల భద్రతకు భరోసా కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా పని చేసి, జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింపజేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ (ఎఆర్) జి.నాగేశ్వర రావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ వై.రవీంద్రా రెడ్డి, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



**రామభద్రపురం, జూలై 17 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సోంపురం గ్రామంలో గురువారం యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపారు. సచివాలయం పరిధిలో సోంపురం, ఇట్లామామిడిపల్లి, చింతలవలస, మర్రివలస గ్రామాలు ఉన్నాయి. దీంతో రైతులు ఒక్కసారిగా యూరియా కోసం ఎగబడడంతో తోపులాట జరిగింది. వీరిని నియంత్రించడానికి అధికారులు నానా అవస్థలు పడ్డారు. అయితే గత కొన్ని రోజులుగా మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో వె మక్కజొన్న ఇతర పంటలు సాగుచేయడంతో ప్రతీ ఏటా ఈ సీజన్లో ఎరువుల కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కువ డిమాండ్ ఉండడంతో అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ పరిస్థితిలో మండల వ్యవసాయాధికారి అమరాపు శివ అక్కడికి చేరుకొని రైతులను శాంతిం పజేశారు. యూరియా కోసం వచ్చిన రైతులకు క్యూలైన్లు పాటించడమే కాకుండా స్లిప్పులు ఇచ్చి వరుస లైనులో యూరియా సరఫరా చేశారు. ఏదిఏమైనప్పటికీ మండలంలో యూరియా కొరత ఎక్కువగా ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.




## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**శ్రీకాకుళం టౌన్, జూలై 17, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, నగర కన్వీనర్ ఆర్.ప్రకాష్, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు అరుగుల.గణేష్ డిమాండ్ చేసారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరపాలక కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. దుమ్ము, ధూళి, దుర్గంధం భరిస్తూ పట్టణ పరిశుభ్రతకు పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం సరికాదని అన్నారు. తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కూడా అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారిశుధ్య కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. గత 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలు అయిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, హామీలకు జీవోలు జారీచెయ్యాలని డిమాండ్ చేసారు. రిటైర్మెంట్ వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేసారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చెయ్యాలని కోరారు. చనిపోయిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను, పని పరికరాలను ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా అట్టడుగు వర్గాలుగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు.సింహాచలం, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ ఎమ్.గోవర్ధనరావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రరావు మద్దతు పలికారు.

## ప్రజాసేవతో "ప్రజల ఋణం" తీర్చుకుంటాను

### - శాసనసభ్యులు గొండు. శంకర్



**గార, జూలై 17, మేజర్‌న్యూస్:** ఎన్నడూలేని శ్రీకాకుళం అభివృద్ధిని రానున్న రోజులలో చూస్తారని, నగరాలకు దీటుగా గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా గార మండలం, వత్సవలస పంచాయతీ, శ్రీరామవానిపేట, కుట్టువానిపేట, పేర్లవానిపేట, మొగడాలపాడు గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గ్రామాలలో చేయవలసిన పనులను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో ఉండే సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయో, లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఎటువంటి సమస్యనైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా నాకు తెలియజేస్తే, సమస్య పరిస్కారమయ్యేవిధంగా చూస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మన ఆరోగ్యాలు బాగుంటాయని, ఇంట్లో వ్యర్థాలను బయటగాని, కాలువాలలోగాని వెయ్యకుండా, గ్రామ పరిధిలో, పంచాయతీ సిబ్బంది అమర్చిన చెత్తబుట్టలో వెయ్యాలని, అప్పుడే సుందరగ్రామంగా చూడవచ్చున్నారు. కేంద్రంలో బీజేపీ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనలతో, ఉపముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్, మంత్రి నారా.లోకేష్ చొరవతో కూటమిప్రభుత్వం అభివృద్ధిపదంలో నడుస్తుందని, ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని, ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటామన్నారు. ఏడాదిపాలనలో ఎంత అభివృద్ధి చేసామో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ, నవ్యఆంధ్రదిశగా ముందుకువెళ్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, టీడీపీ గార మండల అధ్యక్ష బృందం, మండల టీడీపీ నాయకులు, గ్రామ, పంచాయతీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు కొత్తేం కాదు..!!

### - మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్





**పోలాకి, జూలై 17, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇప్పుడేమీ కొత్తగా మోసం చేయడం లేదని ఆయన ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ఆరోపించారు. గురువారం పోలాకి మండలం సుసరాం బి.జే. నాయుడు ఫంక్షన్ హాల్లో జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లకి ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ నే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు... ఆయనకు అధికారం ఇచ్చిన ప్రతిసారి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారని ఆయన దుయ్యసట్టారు. ప్రజలకు మోసం చేయడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు. సుపరిపాలన అంటూ డప్పు కొట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం.. ఏడాది పాలనంతా అరాచకం, అప్పులు , అక్రమ కేసులు, అకృత్యాలు, అత్యాచారాలు తోనే పాలన నడుస్తుందని ఆయన విమర్శించారు. చంద్రబాబు మరోసారి ప్రజల్లో మోసగించారని విషయం ప్రజలు ఇప్పుడిప్పుడే నమ్ముతున్నారని.. ప్రతిపక్షంలో ఉన్న జగన్ పర్యటనలకు వేలాదిగా వస్తున్న జనమే అందుకు నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదికే జగన్ భయం మొదలైందని.. ప్రజలకు తాము నమ్మించి మోసం చేశామని విషయం అందరికీ అర్థమైందని కూటమి నేతల్లో భయం మొదలైంది అన్నారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమే అని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఓటమి నాయకులు చేస్తున్న అక్రమాలు అరాచకాలు లెక్క పెట్టుకుంటున్నామని... వచ్చే జగనన్న 2.0 లో లెక్కలు సరిచేస్తామని హెచ్చరించారు. ఓటమి పాలకులు చేస్తున్న అరాచకాలకు వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రభుత్వ వైఫల్యాలు అరాచక పాలన అక్రమ కేసులు గురించి ప్రజలకు తెలియజేయాలని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని వైసీపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మాజీ చైర్మన్ దుంపల భాస్కరరావు , మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి చింతు రాఘవ, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి సత్తిబాబు, నియోజకవర్గ ఉద్యోగులు పెన్షర్లు విభాగం అధ్యక్షులు వైవీ రమణ , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుబెల్లి వెంకట రమణి, నియోజకవర్గ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు,నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సాలిన నగేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు డోల సాయి , మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమ మహేశ్వరరావు,వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు ,స్థానిక సర్పంచ్ దుంపల ఆనందరావు , ధర్మాన లక్ష్మణ్ దాస్,మండల ముఖ్యనాయకులు , సర్పంచ్లు , ఎంపీటీసీలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేట బంగారం షాపుల్లో భారీ దోపిడి..!

- బి ఐ ఎస్ అధికారుల దాడులలో నమ్మలేని నిజాలు
- నాణ్యతలేని కేజీ బంగారం గుర్తింపు.
- అధికారుల దాడులతో మూతపడ్డ బంగారం షాపులు



**నరసన్నపేట, జూలై 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని బంగారం షాపులో విజయవాడకు చెందిన బి ఐ ఎస్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నాణ్యత లేని బంగారాన్ని అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బి ఐ ఎస్ హాల్ మార్కులేని బంగారాన్ని సుమారు కేజి కి పైగా ఒక షాపులో గుర్తించారు. కేసులు నమోదు చేసి బంగారాన్ని సీజ్ చేశారు. నాణ్యత పరీక్షలు నిమిత్తం కొద్దిపాటి బంగారాన్ని విజయవాడకు తరలించినట్లు బి ఐ ఎస్ అధికారులు వెల్లడించారు . బి ఐ ఎస్ విజయవాడ జాయింట్ డైరెక్టర్ టి అర్జున్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి లతో కూడిన సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు. మూడు షాపుల్లో తనిఖీలు నిర్వహించగా ఒక షాపులో నాణ్యతలేని బంగారాన్ని గుర్తించారు. తనిఖీలు నిర్వహిస్తున్న సమాచారం మేరకు నరసన్నపేట లోని బంగారం షాపులన్నీ మూసివేశారు. బంగారం షాపులలో జరుగుతున్న మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. బంగారం నాణ్యత తెలియజేసే యంత్రంలో కూడా లోపాలున్నట్లు గుర్తించారు. ఆ యంత్రాన్ని కూడా సిజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**అధికారుల దాడుల్లో నమ్మలేని నిజాలు:** బి ఐ ఎస్ అధికారుల తనిఖీలలో నమ్మలేని నిజాలు,ట్రేడ్ మార్క్ లేని బంగారం అమ్మకాలు.మూడు బంగారం షాపుల్లో తనిఖీలు.ఒక షాపులో కేజీకి పైగా హాల్ మార్కు లేని బంగారం, కేసులు నమోదు చేసిన అధికారులు,మోసాలు జరుగుతున్నట్లు నిర్ధారణ.మొత్తం బంగారాన్ని సీజ్ చేసి వ్యాపారులకు అప్పగింత, కొంత మొత్తాన్ని నిజ నిర్ధారణ పరీక్షలకు విజయవాడ తరలింపు, బంగారంనాణ్యత తనిఖీ మిషన్ కూడా లోపభూయిష్టం,వినియోగదారులు నాణ్యత పరీక్షలు చేయించుకుని బంగారాన్ని కొనుగోలు చేయాలని అధికారులు విజ్ఞప్తి.

# బృహత్ ప్రణాళిక పై సలహాలు సూచనల స్వీకరణకి రెండవ రోజూ విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)



ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు ు ఇచ్చిన వినతులు

రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ co-op హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు మధురవాడ గ్రామం s.nos 2968,11,13, 383/2 & 383/2 గుండా ప్రతిపాదిత 100 అడుగుల వెడల్పు రహదారి అవసరం లేదని 80 అడుగుల వెడల్పు రహదారిగానే ఉంచాలని విజ్ఞప్తిని ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు డైమండ్ పార్క్ దరి టీవీస్ నెం.653 నుంచి 683 సొసైటీకి చెందిన స్థలాన్ని ప్రతిపాదిత గ్రీన్ బెల్ట్ ఏరియా నుండి మినహాయింపు ఇవ్వమని. గంభీరం గ్రామ పంచాయతీ s.nos 71- 78, 81,82 , 111- 139 వరకు గల భూములను Eco సెన్సిటివ్ జోన్ నుంచి mixed land use కు మార్పు చేయాలని వినతి. ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం చాప్టర్ ఉపాధ్యక్షులు ప్రతిపాదిత బృహత్ ప్రణాళిక రహదారులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని, తగినన్ని పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పర్యావరణ సంబంధిత స్థలాలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, వీఎంఆర్డీఏ అనుమతించిన లేఅవుట్ల నుంచి బృహత్ ప్రణాళిక రహదారులను ప్రతిపాదించ రాదని, వీధి వ్యాపారస్తులను క్రమబద్ధీకరించాలని సూచిస్తూ

ఆశీలమెట్ట నుండి మద్దిలపాలెం వరకు ప్రస్తుతమున్న 30 మీ రహదారినే కొనసాగించాలని ప్రతిపాదిత 45 మీ రహదారివల్ల శత శాతం వ్యాపారాలు దెబ్బ తినడం జరుగుతుందని దానివల్ల తమ యొక్క జీవనోపాధి దెబ్బ తింటుందని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు విజ్ఞాపన పత్రం అందజేశారు. భీమిలి చిన్నబజార్ టీవీస్ నెం. 130, 131, 132 నందు ప్రతిపాదించిన రహదారి వల్ల తమయొక్క గృహములన్నీ కోల్పోతామని అందువల్ల దానిని తొలగించాలని గ్రామస్తుల అభ్యర్థన. భోగాపురం వెస్ట్ s.no.29, డెంకాడ మండలం సింగవరం గ్రామ s.no.87 లలో ప్రతిపాదించిన 24 మీ రహదారులు వాటర్ బాడీస్ నందు ఉండుటవల్ల వాటిని తొలగించాలని కోరుతూ స్థానికుల నుంచి విజ్ఞప్తి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మరియు విజయనగరం జిల్లాల్లోని సుమారు 84 మత్స్యకార గ్రామాల్లో నివసించే ప్రజల ఉపాధి అవకాశాల కొరకు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను బృహత్ ప్రణాళికను పొందుపర్చాలని ఫిషర్ మ్యాన్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వారి సూచన

ఇసుకతోట నుంచి శివాజీపార్క్, బీచ్ రోడ్ వరకు రహదారి విస్తరణ విరమించాలని. వెంకోజీ పాలెం నుంచి సీతమ్మధార వరకు రహదారి విస్తరణ చేయకుండా, యధాతథస్థితి లో ఉంచాలని. లి అనకాపల్లి నుంచి గాజువాక, ఎన్ ఏ డి, మద్దిలపాలెం , మధురవాడ మీదుగా ఆనందపురం వరకు రహదారి ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా 60 మీటర్ల మేర విస్తరణ చేయాలి. మాస్టర్ ప్లాన్ లో ఎక్కడా పార్కులు, పచ్చదనం, ఓపెన్ స్పేస్ లు స్థలాలు కేటాయించలేదని, వీటిపై ఆలోచన చేయాలని సూచించారు. పొర్లపాలెం పరిధి సర్వే నెంబర్ 63,64,65,66,67,68 ప్రాంతాలు పారిశ్రామిక జోన్ గా కాకుండా రెసిడెన్షియల్ జోన్ గా పరిగణించాలని సూచించారు

నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవితమ నియోజకవర్గం లో భోగాపురం -సుబ్బన్నపేట, భోగాపురం - కొంగవానిపాలెం - ముక్కాము, భోగాపురం - బైరెడ్డిపాలెం, డెంకాడ - సింగవరం, డెంకాడ - నాతవలస తదితర ప్రాంతాల్లోని రహదారులకు అవసరమైన మార్పులను చేయాలని సూచించారు.

క్రెడాయ్ విశాఖపట్నం బీచ్ రోడ్డు విస్తరించాలని, ఎండాడ గ్రామం రాజీవ్ నగర్ నుంచి ఎన్‌హెచ్-16 వరకు గల రహదారిని విస్తరించాలని , అదేవిధంగా సాగర్ నగర్ నుంచి గీతం కాలేజ్ రహదారిని కూడా విస్తరించాలని కోరుతూ విజ్ఞప్తిని అందజేశారు. మధురవాడ 126/4 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అడ్డగా నిర్మించిన కాంపౌండ్ వాల్ వలన సమీప ఆర్టీసీ కాలనీ, ఐటీ జంక్షన్, ఇండియా బుల్స్ తదితర ప్రాంతాలకు రాకపోకలు కష్టసాధ్యంగా ఉన్నందువలన వాటిని తొలగించి బృహత్ ప్రణాళిక రహదారి నిర్మాణం చేపట్టాలని మధురవాడ 7వ వార్డు మానం ఆంజనేయులు నగర్ రెసిడెంట్స్ సేవా సంఘం విజ్ఞాపన

చేపలుప్పాడ, కాపులుప్పాడ భీమిలి మండలం s.nos 301, 302 & 284 లలో ఉన్న భూములను మరీ ముఖ్యంగా పర్యాటక ప్రాముఖ్యత కలిగి ఉన్న భూములను బీచ్ రోడ్డు విస్తరణ సందర్భంగా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని . మునగపాక మండలంలో ఉన్న నీటి ప్రవాహ గెడ్డలు, పిల్ల కాలువలు, పంటకాలువలు, గొర్జులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో బృహత్ ప్రణాళిక సందర్భముగా నష్ట వాటిల్లకుండా చర్యలు కోరుతూ గ్రామస్తుల విజ్ఞాపన

ఎలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక, నాగులపల్లి గ్రామాల్లోని వ్యవసాయ భూములను నివాసయోగ్య అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలని కోరుతూ మాజీ ఎం ఎల్ సి బుద్దా నాగ జగదీష్ సూచించారు.

రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తం 70 వరకు వినతులు వచ్చాయి.

ఈ సందర్భంగా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనల కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వచ్చింది అని అన్నారు. గత పాలకులు వారి స్వార్థానికి మాస్టర్ ప్లాన్ ను వాడుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పారదర్శకత మాస్టర్ ప్లాన్ తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని, దానికి అనుగుణంగా ప్రస్తుతం సలహాలు, సూచనలు స్వీకరణ చేపట్టామని, మధ్య తరగతి వర్గాలకు ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ పై శ్వేత పత్రం విడుదల చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం హయంలో జరిపిన అవకతవకలను కూడా ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు.

## హైస్కూల్ భవనాన్ని ప్రారంభించిన గంటా

### రూ.1.18 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించిన దివీస్





**భీమునిపట్నం, జూలై 17, మేజర్‌న్యూస్:** దివీస్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన చిప్పాడ జిల్లా పరిషత్ హైస్కూల్ భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడిన విద్యార్థుల కోసం విశాలమైన తరగతి గదులను నిర్మించిన దివీస్ సంస్థను అభినందించారు. హైస్కూల్ కు ఏమైనా అవసరాలుంటే తెలియజేయాలని సూచించారు. ముందుగా స్కూల్ విద్యార్థులు కోలాటాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. హైస్కూల్ లో ఆరు తరగతి గదులతో రెండు ఫ్లోర్ల భవనం, స్టేజ్,మెయిన్ గేట్ 100 స్టూడెంట్ బెంచీలు 10 టీచర్ చైర్స్, 6 టీచర్ టేబుల్స్ ఒక ప్రిన్సిపాల్ టేబుల్ లకు కలిపి దివీస్ యాజమాన్యం రూ.1.18 కోట్లు ఖర్చు చేసింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, దివీస్ సీఎస్ఆర్ ప్రతినిధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారం


ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం చిప్పాడ పంచాయతీ పరిధిలోని కొనసవానిపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలను వర్తింప జేస్తామని భరోసా ఇచ్చారు. శ్మశాన వాటిక, డ్రెయిన్లు, రోడ్లు వంటి స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామీ ఇచ్చారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈపిడిసీఎల్ జోన్ 1 ఈ ఈ గా పోలాకి



**విశాఖపట్నం, జూలై 17, మేజర్‌న్యూస్:** తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్ ) విశాఖ సర్కిల్ జోన్ 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పోలాకి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ జోన్ లో పని చేసిన నాయుడు జోన్ 3కి బదిలీ కావడంతో అదే జోన్ లో పని చేసిన పోలాకి శ్రీనివాస్ కి జోన్ 1కి బదిలీ చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పోలాకికి డీఈఈ సుమన్, విద్యుత్ ఇంజనీర్స్ శిరీష గాయత్రి, జ్యోతి, విద్యా సాగర్, ఏఈలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సమయంపాడిగించడంపై విద్యార్థులు ధర్నా



**మధురవాడ, జూలై 17, మేజర్‌న్యూస్:** జోన్ 2 పరిధిలో పీఎం పాలెం లో సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో ఇంజనీరింగ్ విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఉద్రిక్తత వాతావరణం నెలకొంది .తమకు కాలేజీ సమయాన్ని పొడిగించారని దానివల్ల తమకు విశ్రాంతి లేదని అలాగే సాయంత్రం ఐదు గంటల వరకు జైల్లో బంధించినట్టు కళాశాలలో బంధించడం వల్ల దూర ప్రాంతం వెళ్లే వారికి చాలా ఇబ్బందులు పడుతున్నామని యాజమాన్యం మరియు కళాశాల సిబ్బంది తమ బాధలు అర్థం చేసుకొని సమయాన్ని కుదించాలని కోరుతూ సుమారు 800 మంది విద్యార్థులు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. అలాగే ఉదయం తొందరగా కళాశాలను ప్రారంభించడం వల్ల దూర ప్రాంతాల నుంచి రాలేకపోవ దంతో అప్సెంట్ వేసి అటెండెన్స్ తక్కువ అయ్యేందుకు కారణమవు తున్నారు. ఎస్ ఎఫ్.ఐ యూనియన్ నాయకులు సిబ్బందితో చర్చలు జరిపారు. సిబ్బంది యజమా న్యంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు.




## స్వచ్ఛందంగా రక్త దానం చేయండి: ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, జూలై 17: మేజర్ న్యూస్:** దేశంలో రక్త కొరత తీవ్రంగా ఉందని ఈ నేపథ్యంలోని యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వి.ఎం.ఆర్.డి చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం సిరిపురంవిఎంఆర్డిఏ చిల్డ్రన్ థియేటర్లో నెరెడ్కో, వీఎంఆర్డీఏ సంయుక్త సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నరేడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాధులు వ్యాపిస్తున్న ప్రస్తుత తరుణంలో రక్తదాన కేంద్రాల్లో ఏర్పడిన కొరతను తీర్చేందుకు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ , విఎంఆర్డిఏ సంయుక్తంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, రోటరీ, రెడ్ క్రాస్ , అపోలో వారి సహకారంతో మెగా వైద్య మరియు రక్తదాన శిబిరాన్ని చేపట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి ఎటువంటి సందేహం లేకుండా రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తదానం చేసిన యువత ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నరేడ్కో రాష్ట్ర అధ్యక్షులు గెద్దె చక్రధర్ మాట్లాడుతూ మెగా వైద్య శిబిరంలోని రక్తదానం తో పాటు, బీపీ షుగర్ ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించామన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేడ్కో జోన్ ప్రెసిడెంట్ ఏ రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ దండమూడి పాపారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ హుస్సేన్, వై.వి చౌదరి, అడ్వైజర్ కమిటీ చైర్మన్ చోడే పట్టాభిరామ్, చీఫ్ పాట్రన్ తాళ్లూరి పూర్ణచంద్రరావు, ట్రెజరర్ కే వి వి సుబ్బారావు, పోలమాంబ ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి పోతన రెడ్డి, నరేడ్కో ఎగ్జిక్యూటివ్ సభ్యులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు. రక్తదాన శిబిరం చేసిన యువతను అభినందించి సర్టిఫికెట్లు , మెమెంటో అందజేశారు.

## గీతంలో నూతన విద్యార్థుల సందడి



**విశాఖపట్నం, జూలై 17: మేజర్ న్యూస్:** గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు గురు వారం సర్టిఫికేట్ల పరిశీలన మరియు అవగాహన తరగతులను నిర్వహించారు. గీతంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈ అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి గీతం ప్రో- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రసంగించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా గీతం కోర్సులను రూపకల్పన చేయడంతో పాటు నిపుణులైన బోధన సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఏటా స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో అధునాతన ప్రయోగశాలలతో పాటు రూ.100 కోట్లతో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థి గీతంలో ప్రవేశం పొందినప్పటి నుంచి డిగ్రీ అందుకుని వెళ్ళెంతవరకు మార్గదర్శకం చేసేలా గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. గీతం ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది పైగా గీతం పూర్వ విద్యార్థులు కీలక పదవులలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకం చేయడానికి వారి సహకారం తీసుకుంటున్నామన్నారు.

## డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు

వివిధ శాఖల్లో ఇప్పుడు విధులు నిర్వహిస్తున్నారు.

**విశాఖలో వీరి పనితీరు భేష్..**

అనేక కేసులను సవాల్ గా ఎదుర్కొని ఆ కేసులను ఛేదించిన ఘనత ఈ సీనియర్ అధికారులకే దక్కుతుంది.విధి నిర్వహణలో భాగంగా ఆయా కేసులను క్షుణ్ణంగా విచారించి,ఆ కేసులను ఛేదించిన ఘనత వీరికే దొరుకుతుంది ప్రమోషన్ల లిస్ట్ లో సీనియర్లు కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో చుక్క శ్రీనువాసురావు, వివేకానంద,అన్నెపు నరసింహమూర్తి, రామచంద్రరావులకు ఈ అవకాశం లభించింది. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో కష్టపడే పని చేసే వారికి కచ్చితంగా ఫలితం ఉంటుందని దీంతో రుజువైంది.వీరికి ప్రమోషన్ రావడం పట్ల విశాఖ పోలీసు శాఖ అభినందించింది.

## అడుగులు వేయాలి

జిల్లాలో ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలు, ఆరోగ్యం, పోషణ, భూ పంపిణీ, నవోదయం తదితర అంశాలను కలెక్టర్ విజయ క్రిష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని వివరించారు. ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతిని, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ద్వారా నిఘా వంటి విషయాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు శ్రీ వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా వారికి అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎస్.సి/ ఎస్.టి లకు పని చేయగలిగిన వారందరికి జాబ్ కార్డులు ఇచ్చి పనిదినాలు కల్పించాలని అన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా వీరికి పరిశ్రమలు స్థాపించుకొనేందుకు శాఖ పరంగా సహకారం అందించాల్సారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. వారికి విద్యతో పాటు వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అట్రాసిటీకి సంబంధించి ఎస్సీల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టుకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలలకోసారి తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన తదితరాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి/ ఎస్.టి ప్రజలకు అన్ని విధాలా సహకరిస్తున్నామని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు చేయించగలుగుతున్నామని తెలిపారు. అధికారులు ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు విసుగు కలగకుండా సానుకూలంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి సేవలందించాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్.సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, ఇంచార్జ్ డిఆర్వో సుబ్బలక్ష్మి, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ ఉప సంచాలకులు బి. రామానందం, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల నిరసన



**లక్ష్మవరపుకోట, జూలై 17: మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పారిశుధ్యం పనులు చేస్తున్న కార్మికులు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలపరిష్కరించాలని కోరుతూ గురువారం నుంచి సమ్మెకు దిగారు తహసీల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి నిరసనలు చేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం గ్రామ పరిశుభ్రత కోసం పర్యావరణ పరిరక్షణ కోసం పారిశుధ్యం పనులు చేస్తున్న కార్మికులకు 9 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఉద్యోగాలు చేయించడం వల్ల కార్మికులు కుటుంబాలు పస్తులతో అలమటిస్తున్నారు అని పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న వాళ్ళు ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన కడు బీదవారు అని ఇన్ని నెల జీతాలు అవ్వకపోతే ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలి అని మున్సిపాలిటీ కార్మికులకు ఇస్తున్నట్లే పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం ఒకే పని చేసే వారికి ఒకే జీతం ఇవ్వాలి అని వేధింపులు ఆపి జీతాలు చెల్లించాలి అని ఎమ్మెల్యే ఇలాకాలో అధికారులు కార్మికుల బాధను పట్టించు కొక పోవడం బాధాకరం అని వెంటనే సమస్య పరిష్కారించాలి అని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ అప్పారావు గొల్ల కామేష పారిశుద్ది కార్మికులు బి అప్పలనర్స కే. దేవుడమ్మ సిఐటియు నాయకులు టి వెంకటరమణ జి.వెంకట్రావు తదితరు కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..?





- నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక నిర్మాణాలు
- లక్షల రూపాయలు జీవీఎంసీ ఆదాయానికి గండి
- నిర్లక్ష్యపుధోరణిలో జోన్5 టౌన్ ప్లానింగ్ అధికారులు

**గోపాలపట్నం, జూలై 17, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ జోన్5,57వార్డ్,ఉర్వసి జంక్షన్లో నిబంధనలకు విరుద్ధంగా సచివాలయం సంఖ్య 266లో రెండు అనాధికారిక నిర్మాణాలు ప్రక్క ప్రక్కన జరుగుతున్నాయి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ జీవోలను చట్టాలను ఉల్లంఘిస్తూ ఈ నిర్మాణం చేపట్టారు పై అంతస్థులకు ప్లానింగ్ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేవు ఈ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకున్నదాకలాలు లేవు పైపెచ్చు ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణలు జరిగేందుకు సహకరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ టీపీవో ప్రవీణ్ ఈ నిర్మాణాలపై చర్యతీసుకొనే విషయంలో ఇంతవరకు స్పందించలేదు. ఈ నిర్మాణం పై పలు ఫిర్యాదులు వచ్చునున్నప్పటికీని టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారు తప్ప నిర్మాణాలపై చర్యలు తీసుకొనుటకు విముఖత చూపిస్తున్నారు. ఈ నిర్మాణాలపై తక్షణమే జీవీఎంసీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు సహకరిస్తున్న అధికారులపై దర్యాప్తు జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ ను కోరుతున్నారు.

## వేదుల నరసింహంకు జర్నలిజంలో ఏయూ డాక్టరేట్



**విశాఖపట్నం, జూలై 17: మేజర్ న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ పరిశోధక విద్యార్థి వేదుల వి. ఎస్.వి నరసింహం కు డాక్టరేట్ లభించింది. ఏయు జర్నలిజం విభాగ ఆచార్యులు, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ విసి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పర్యవేక్షణలో "ఉత్తరాంధ్రలోని టెలివిజన్ జర్నలిస్టుల వృత్తిపరమైన పాత్ర-అవగాహన, వృత్తిపరమైన ప్రమాదాలు- ఉద్యోగ సంతృప్తి" అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ ఉపకులపతి ఆచార్య జి. పి రాజశేఖర్ నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను నరసింహం స్వీకరించారు. టెలివిజన్ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన, ఉద్యోగ భద్రతను అందించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని తన పరిశోధనలో సూచించారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, అది వారి వృత్తి పై ప్రభావం చూపుతుందని వివరించారు. కార్యాలయాలలో మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు తదితర అంశాలను తన పరిశోధనలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా నరసింహం ను ఏయు వి.సి ఆచార్య జి.పి రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, విభాగ ఆచార్యులు ఆచార్య చల్ల రామకృష్ణ, సి.ఎం.వినయ కుమార్, టి.విజయలక్ష్మి, విభాగ పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

### పారిశుధ్య పక్షోత్సవాల్లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**గరుగుబిల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల బారిన పడకుండా ఆరో గ్యంగా ఉండవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వెల్లడించారు. పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని సుంకి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడి ప్రజలతో మమేకమై జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30వ తేదీ వరకు పారిశుధ్య పక్షోత్సవాలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వాములను చేసి పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులు రాకుండా నివా రించడం ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలి పారు. పరిసరాల పరిశుభ్రతను పెంపొందించడానికి, వ్యాధులు రాకుండా నివారించడానికి నిర్వ హించే కార్యక్రమమే పారిశుధ్య పక్షోత్సవాలని పేర్కొన్నారు. దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొం దించు కోవాలని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, అందుకు వేర్వేరు డస్ట్ బిన్లను ప్రతి ఇంటికీ అందించాలని ఆదేశించారు. ఈకార్య క్రమంలో మురుగునీటి కాలువలు, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచ డం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, కలుషిత నీటికి ఆస్కారం లేకుండా స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయడం, ఇందుకు అవసరమైన నీటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. పరిసరాలను పరిశు భ్రం చేయడం, సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద కేంద్రా లకు తరలించాలని, తద్వారా వర్మికంపోస్ట్ తయారు కావాలని, దీనివలన ఆదాయం సమకూరు తుందన్నారు. ఈసందర్భంగా సుంకి గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి వర్మీ కంపోస్టును పరిశీలించారు. సేంద్రియ ఎరువుగా ఉపయోగపడే వర్మికంపోస్ట్ మార్కెటింగ్ ముఖ్యం కాదని, తయారీపై దృష్టి సారించా లని సూచించారు. రోజు వారీ కార్య క్రమాల వివరాలను పంచాయతీలు వారీగా సంబంధిత యాప్ లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఈఆకస్మిక పర్యటనలో జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, సుంకి గ్రామపంచా యతీ సర్పంచ్ కరణం రవీంద్ర, మండల తహసిల్దార్ పి బాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 17, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గంలోని కొమరాడ మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు గుమ్మ లక్ష్మీపురంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. కొమరాడ మండల అధ్యక్షులు తెంటు శ్రీకర్ ఆధ్వర్యంలో కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్ సమక్షంలో కురుపాం నియోజకవర్గం సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికి జనసేన కండువా వేశారు. వీరిలో కొమరాడ మండలం శివిని పిఏసిఎస్ మాజీ చైర్మన్, విక్రాంపురం పంచాయతీ, వైసిపి సీనియర్ నాయకులు పప్పల గోపా లకృష్ణ, శివిని పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు అధికారి శ్రీనివాసరావు ( బుజ్జి ) , ప్రముఖ పారిశ్రామికవేత్త రాయల్ అకాడమీ శివిని సి.ఇ.ఒ గొట్టాపు రేణుక, పూదేసు పంచాయితీ కోన గ్రామం ఆరిక కన్నిగ,హిమరిక కలంబిల్లి, ఆరిక పరమేష్ అనుచరులు, మహిళా కార్యకర్తలను జనసేన పార్టీలోకి కండువాను వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం నాయకులు అధికారి అనిల్, దుమ్మంగి సర్పంచ్ క్రాంతి కుమార్, సుజిత్ దుర్గ,ఉదయ్ చందు, యువరాజు,గోవింద్ పాల్గొన్నారు.




## పామ్ ఆయిల్ పంటతో రైతులకు మంచి ఆదాయం



**సీతానగరం, జూలై 17, మేజర్ న్యూస్:** రైతులకు పామ్ ఆయిల్ పంట వలన మంచి ఆదాయం వస్తుందని హార్టికల్చర్ అధికారి ప్రత్యూష అన్నారు ఈ మేరకు ఆమె తన సిబ్బందితో బళ్లాకిష్టపురం గ్రామం లో గొట్టపు సింహాచలం, గొట్టపు విజయ, గొట్టపు కుర్మినాయుడు, చింత రమణ మాస్టర్, చింత సత్యవతి, నడిమింటి ధనజయలు సుమారుగా 60 ఎకరాలలో ఇటీవలే వేసిన పామాయిలు మొక్కలు పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,శ్రీ శ్రీనివాస పామ్ ఆయిల్ మిల్ యాజమాన్యం వారు రైతులకు మొక్కలు ఉచితంగా ఇస్తున్నారని వాటితో పాటు పామ్ ఆయిల్ లో అంతర్ పంటలుగా కో కో, అరటి, కూరగాయలు, మొదలుగునవి వేసుకోవచ్చని వాటికి కూడా ప్రభుత్వం ద్వారా సబ్సిడీ లు వస్తాయని . ఇప్పటికే పలువు పామ్ ఆయిల్ రైతులకు ప్రభుత్వ రాయితీలు బ్యాంక్ ఖాతాలోకి జమ చేయడం జరిగిందని. కావున ప్రస్తుతం రైతులు అందరూ ఈ పంటలు పై దృష్టి సాదిం చాలని పామాయిల్ కి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది కే శ్రీనివాసరావు. పి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## అగ్ని మాపక కేంద్రం భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే జయకృష్ణ శంకుస్థాపన



**పాలకొండ, జూలై 17,మేజర్ న్యూస్:** పట్టణంలో గారమ్మ కాలనీ సమీ పంలో అగ్ని మాపక కేంద్రం భవనం ని ర్మాణానికి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శం కుస్థాపన చేశారు. 134.00 లక్షల రూపాయల అంచనా విలువతో నూతన భవనం మంజూరు చేయించి, నేడు సదరు భవనం యొక్క శంకుస్థాపన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలం గా భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని, తన దృష్టి కి రాగానే నిధులు మంజూరు చేసానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పల్ల కొండలరావు, ఏ ఎం సి చైర్మన్ సంధ్యా రాణి, ఎంపిపి భాను, కర్నెన అప్పలనాయుడు, జాడ శ్రీధర్ పాల్గొన్నారు

## హైమావతిని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 17 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, దిగువమండ గ్రామ సర్పంచ్ హైమావతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో కాలు వాపు వలన బాధపడుతున్న విషయం తెలుసుకుని గురువారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హైమావతి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని, మరల పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటిలాగే చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## క్లస్టర్, బూత్ ఇన్చార్జీలతో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర సమీక్ష



**పార్వతీపురం, జూలై 17, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో సుపరి పాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జులు క్లస్టర్ ఇంచార్జీలకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు. పార్వతీపురం పార్టీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల ఇన్చార్జిలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోందని, మరింత వేగం పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని, చంద్రబాబు పాలన పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాల్సి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించాలని శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు క్లస్టర్ ఇన్చార్జిలో, బూత్ ఇంచార్జ్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం: పుష్పశ్రీవాణి



**కురుపాం, జూలై 17, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలం చిన మెరంగిలో మాజీ ఉపముఖ్య మంత్రి పాముల పుష్పశ్రీవాణి మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమై ఏమి చేయాలో తెలియని పరిస్థితి లో స్థానిక ఎమ్మెల్యే ఫాస్ట్రేషన్ లో ఎం మాట్లాడుతున్నారో తెలియదని వ్యక్తి గతంగా విమర్శలు చేస్తున్నారు అని అన్నారు. టిడిపి ఎమ్మెల్యే జగదేశ్వరి వ్యక్తి గత విమర్శలు చేస్తున్నారు అని వ్యక్తిగత విమర్శలు చేసే ముందు మనమేంటి అనేది చూసుకోవా లన్నారు. కోటలపై చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు, ఆ కోట లేకపోతే మీకు ఎమ్మెల్యే సీట్ ఎక్కడిది అని ప్రశ్నించారు.. రాచరికపు కోట పాలన అని చేసిన వ్యాఖ్యలు ను తీవ్రంగా ఖండించారు... తమ కోట గౌరవం తగ్గించేలా పుష్పశ్రీవాణి ప్రవర్తన ఎప్పుడూ ఉండదని అన్నారు.. తనపై చేస్తున్న అవినీతి ఆరోపణలు పై తీవ్రంగా స్పందించిన పుష్ప శ్రీవాణి తను వంద కోట్లు సంపాదించాను అని ఆరోపణ చేస్తున్న టీడీపీ నాయకులు కు ఓపెన్ ఛాలెంజ్ చేశారు , నిరూపించిన వారు ఉన్న ఆస్తిని తీసుకోండి అన్నారు... అభివృద్ధి చేయలేదు అని విమర్శలు చేస్తున్న వారు ఐదు ఏళ్ళు లో నేను చేసిన అభివృద్ధి చూడాలన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను స్పష్టంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## పోలమాంబ అమ్మవారి దేవాలయం ఈవోగా శ్రీనివాసరావు



**మక్కువ, జూలై 17, మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయం కార్య నిర్వహణ అధికారిగా బి శ్రీనివాసరావు గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఆలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన వివి సూర్యనారాయణ నుండి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి శ్రీనివాసరావు చీపురుపల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పనిచేసి , శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయ ఈవోగా పూర్తి బాధ్యత స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ కార్యనిర్వాహ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన వివి సూర్యనారాయణ గడచిన రెండు మార్లు జాతరను విజయవంతంగా నిర్వహించారు. అంతేకాక ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి గ్రామస్తులతో పాటు భక్తులు మరవరానిది. ఆయన కాలంలో సుమారు రెండు కోట్ల 40 లక్షలతో ఆలయ ప్రాంగణంతో పాటు గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయి. అంతేకాక వనం గుడి ఆలయ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు కి ఆయన కృషి మరవరానిది. ఈ నేపథ్యంలో కొత్తగా ఈ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపడుతున్న బి శ్రీనివాసరావు కూడా ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తారని గ్రామస్తులతో పాటు శ్రీ పోలమాంబ అమ్మవారి భక్తులు ఆశిస్తున్నారు.

## రాజ్యాంగ సవరణ చేసైనా షెడ్యూల్ ఉద్యోగాలన్నీ గిరిజనులకే ఇవ్వాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 17 (మేజర్ న్యూస్):** రాజ్యాంగ సవరణ చేసైనా షెడ్యూల్ ఏరియా ఉద్యోగాలు అన్ని గిరిజనులకు ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయి బాబు, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి కు గురువారం వినతిపత్రం పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి వరకు జీ ఓ నెంబర్ 3 సక్రమంగా అమలు కాలేదని వివరించారు. అందుకే జీ ఓ లు కాకుండా చట్టం తేవాలని డిమాండ్ చేసారు. డిఎస్సీ నోటిఫికేషన్ కు ముందే గిరిజన సంఘాల అభిప్రాయం తీసుకుని ఉంటే బాగున్ను అని తెలిపారు. అభిప్రాయం శేఖరణ కాలక్షేపం, కాలయాపన కోసం చేస్తే మాత్రం పోరాటం తప్పదని స్పష్టం చేసారు. అలాగే తక్షణమే "ఆదివాసీ ఆరోగ్యం "సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని



**నెల్లిమర్ల, జూలై 17, మేజర్ న్యూస్:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని వంటిదని టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి 15వ వార్డు ధర్మాన అప్పారావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 1.52 లక్షల చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుని వెళుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## బల్ల కృష్ణాపురం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే బోనెల



**సీతానగరం జూలై 17 మేజర్ న్యూస్ :** మండలంలో బల్ల కృష్ణాపురం సహా సమీప 5 గ్రామాల ప్రజల తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హామీ ఇచ్చారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాలకృష్ణాపురంలో గురువారం వేడుకగా సాగింది గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు వందలాది మంది ప్రజలు బాణాసంచా కాల్పులు పూలవర్షం భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు ప్రజల హర్షధ్వానాల మధ్య గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు గత ఏడాది కాలంలో చంద్రబాబు ప్రభుత్వం పాలన గురించి ప్రజల నుండి అభిప్రాయం సేకరించారు గ్రామానికి చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజల నుండి వివరాలు సేకరించారు అనంతరం మాట్లాడుతూ బల్ల కృష్ణాపురం గ్రామం ఒకప్పుడు ప్రతిపక్షాలకు కంచుకోట అని ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి సొంతమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎంతగానో అభిమానిస్తున్న ఈ గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు గతంలో తాగడానికి నీరు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారని, ఇప్పుడు ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు ఇకపై రెండు పూటలా నీరు సరఫరా చేస్తామని, భవిష్యత్తులో 24 గంటలు నీరు సరఫరాకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధులకు 4000 వికలాంగులకు 15000 పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు, ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెంట సత్యం. రౌతు వేణుగోపాల నాయుడు. కంకణపల్లి అరవింద్. టీ అప్పలనాయుడు. మండల పార్టీ నాయకులు పెద్దబ్బాయి గుణుపూర్ అన్నమ నాయుడు. మాజీ ఎంపిటిసి సబ్బాన శీను. గొట్టపు అప్పారావు. బాలల శ్రీనివాసరావు గ్రామ నాయకులు తిరుపతిరావు ధనుంజయ నాయుడు సంతోష్ కుమార్ తో పాటు వివిధ శాఖ అధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



**గుమ్మలక్ష్మీపురం, జూలై 17 (మేజర్ న్యూస్):** మండలంలోని కొండవాడ పంచాయతీ లక్కగూడ గ్రామాన్ని ఎంపిడిఒ త్రివిక్రమ్ రావు గురువారం సందర్శించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న తాగునీటి బావిని, వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. కురుస్తున్న వర్షాలతో ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్ర మాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమ%శీ%లు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధ%శీ%గా ఈహెూమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాల్లో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందని తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత ఉద్యోగ అవకాశాలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 17 (మేజర్ న్యూస్):** విద్యార్థులు ఇప్పటి నుంచే క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించడానికి వీలుంటుందని మన్యం జిల్లా డివిఇఒ నాగేశ్వరరావు అన్నారు. గుమ్మలక్ష్మీపురం కస్తూరిబా పాఠశాలను గురువారం సందర్శించారు. ఇంటర్ విద్యార్థులకు జరుగుచున్న యూనిట్ పరీక్షలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, దానిని సద్వినియోగం చేసుకొని చదవినాడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని అన్నారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తి చేయాలని, వారాంతపు పరీక్షలు పెట్టి విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీ రంజని ఉన్నారు.

## భూ తగాదలో గాయపడ్డ వ్యక్తికి ఎమ్మెల్సీ పరామర్శ



**నెల్లిమర్ల, జూలై 17, మేజర్ న్యూస్:** మండలంలోని నారాయణ పట్టణంలోని భూ తగాదలో గాయపడిన వైసిపి కార్యకర్తని ఎమ్మెల్సీ సురేష్ బాబు గురువారం పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్య ఉంటే చర్చలు ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. వ్యక్తిగత దాడుల వల్ల ప్రయోజనం ఉండదని చెప్పారు. పరామర్శలో గ్రామ పెద్దలు యద్ల కృష్ణ, మీసాల అప్పారావు, దవళ లక్ష్మణరావు, ఎం లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జీఓ నెం.3పై అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు భార్గవి



**పార్వతీపురం, జూలై 17, మేజర్ న్యూస్ :** జీఓ నెం.3పై గిరిజనుల అభిప్రాయాలను సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు యస్.భార్గవి పేర్కొన్నారు. జీఓ నెం.3, గిరిజన చట్టాలపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలపై వర్క్ షాప్ కార్యక్రమం బుధవారం స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయ సంఘాలు, న్యాయవాదులు, గిరిజన ప్రతినిధులతో జరిగింది. ఈ వర్క్ షాప్ లో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన జీఓ నెం. 3 సుప్రీంకోర్టులో రద్దు చేసినందుకు గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయుల సంఘాలు, న్యాయవాదులు చేసిన ఉద్యమాల ద్వారా తిరిగి పునరుద్దరణ చేయాలని దరఖాస్తులు వచ్చాయని, దీనికి స్పందించి గిరిజన ప్రాంతంలో ఉన్న ఐటిడిఎల పరిధిలో వర్క్ షాప్ ఏర్పాటు చేసి అభిప్రాయాలను స్వీకరించే విధంగా సమావేశాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా బుధవారం రంపచోడవరంలో, గురువారం పార్వతీపురం మన్యం జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వీకరించిన అభిప్రాయాల్లో ముఖ్యమైన వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. వాటితో పాటు ఇక్కడ గిరిజనులు సూచించిన మంచి సూచనలను కూడా పరిగణలోకి తీసుకొని, చర్చించి మరింత మెరుగ్గా ఈ జీఓను అమలుచేసేందుకు వీలుంటుందని ఆమె వివరించారు.సుప్రీం కోర్టు ద్వారా రద్దు చేయబడిన జీఓలోని అంశాలు అనుకూలంగా ఉండాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని మాజీ శాసనసభ్యులు నిమ్మక జయరాజ్ తెలిపారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ మేరకు మాత్రమే ఇది సాధ్యపడుతుందని, చట్ట పరిధిలో గిరిజనులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమ సమాజంలో గిరిజనులకు సమానత్వం కల్పించాలని ప్రభుత్వాలు చెప్పున్నప్పటికీ ఆచరణ కావడం లేదని మాజీ శాసనసభ్యులు కోళ్లకుల లక్ష్మణమూర్తి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు పనిచేస్తున్నారని, కావున గిరిజనులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఐదవ షెడ్యూల్ లో ఉన్న తమను ఆరవ షెడ్యూల్ కి పంపేలా కేంద్రానికి ప్రభుత్వం సిఫారసు చేయాలని, అపుడే గిరిజనులకు తగిన న్యాయం జరుగుతుందని కురుపాం మండలం లంకజోడి గ్రామ సర్పంచ్ ఆరిక విష్ణవ కుమార్ కోరారు.గిరిజన ప్రాంతాల్లో జిల్లా యూనిట్ గా తీసుకొని 100% గిరిజనులకు విద్య, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన భాషను నేర్చుకున్న వారినే ఉపాధ్యాయులుగా నియామకం చేపట్టాలని గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు గేదెల రామకృష్ణారావు తెలిపారు.సమసమాజ స్థాపనలో ఆదివాసీలకు అన్ని విధాల సహకరించాలంటే షెడ్యూల్ 5(1), 5(2) లపై ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్నాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, ఏపీఓ ఎ.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, ఉపాధ్యాయ, గిరిజన సంఘ నాయకులు, న్యాయవాదులు, ఎన్జీఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన పశు వైద్యశాల ప్రారంభం

**గుమ్మలక్ష్మీపురం, జూలై 17 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువైద్యశాల భవనాన్ని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభిస్తారని పశువైద్యాధికారి పి.లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న నాయకులు, రైతులు హాజరు కావాలని కోరారు.

## బెలగాం రైల్వే గేటు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా: ఎంపీ తనూజారాణి



**పార్వతీపురం, జూలై 17, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రమైన బెలగాం వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ ఉంది. దాని గుండా నిత్యం పలు రైళ్లు, గూడ్సులు తిరుగుతూ ఉన్నాయి. ప్రతి పది నిమిషాలకు ఒక ట్రైను తిరుగుతూనే ఉంది. దీంతో తరచూ గేట్లు పడుతున్నాయి. ఇటీవల 3వ లైను కూడా వేసి యున్నారు. దీంతో ఆ గేటు మీదుగా మున్సిపాలిటీలోని బంగారమ్మకాలనీ, కొత్త బెలగాం, సాయిరాం కాలనీలు, పార్వతీపురం మండలంలోని బాలగుడబ, గరుగుబిల్లి మండలంలోని సన్యాశిరాజుపేట, పెదగుడబ, చినగుడబ, వల్లరిగుడబ, బురదవెంకటాపురం, రాయందొరవలస, ముత్యందొరవలస తదితర గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రతి పది నిమిషాలకు గేటు పడుతుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర సమయంలో అంబులెన్సులు సైతం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాఠశాల, కళాశాల విద్యార్థులు సైతం సకాలంలో విద్యాసంస్థలకు చేరలేకపోతున్నారు అని తెలియచేస్తూ అండర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ గుమ్మా తనూజారాణి కి మాజీ ఎమ్మెల్యే జోగారావు నివాసం వద్ద బాలగూడవ గ్రామం నాయకులు వినతిపత్రం అందజేశారు.తమ ప్రాంత ప్రజల సమస్యను ఎంపీ కి తెలిపిన మాజీ ఎమ్మెల్యే తమరు పెద్ద మనసు చేసుకుని సదరు బెలగాం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి మంజూరు చేయించి ఈప్రాంత ప్రజల ప్రయాణ కష్టాల నుండి విముక్తి కలిగించాల్సిందిగా కోరుచున్నాము అని మాజీ ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, జడ్పీటీసీ బలగ రేవతమ్మ, పార్టీ అధికార ప్రతినిధి ముచ్చల సత్యం నాయుడు, సర్పంచ్ ప్రతినిధి పండు, వైస్ సర్పంచ్ వర్రి శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ గజపతి రాజుకి అభినందనలు తెలిపిన విక్రమ్



**విజయనగరం టౌన్, జూలై 17, మేజర్ న్యూస్:** గోవా గవర్నర్‌గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు ని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అభినందనలు తెలిపారు. గురువారం అశోక్ గజపతి రాజు నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలసిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్ దుస్సాలువా కప్పి అభినందనలు తెలిపారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు నియామకం విజయనగరం జిల్లాకే గర్వకారణం అని ఈ సందర్భంగా జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మిని కలిశారు. అశోక్ గజపతిరాజు ని కలిసి అభినందనలు తెలిపిన వారిలో అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కాళ్ల గౌరీ శంకర్, సతీమణి కాళ్ల రూప, తనయుడు కాళ్ల గౌతమ్, జనసేన విజయనగరం నియోజకవర్గం నాయకులు సంపత్ రాజు, మండల లోకేష్, షేక్ మారేష్, ముని లక్ష్మణ, మద్దిల నారాయణరావు, కంటుభుక్త సతీష్, ఇజ్జాడ సాయి, బుగత పోతన్న, ఖాదర్, సోమాదుల తారాకేష్, దుప్పాడ నరేష్, అలుగోలు శ్రీను, సురేష్, అనీల్, జగదీష్, వీర మహిళలు రాయన సత్యవతి, దుప్పాడ జ్యోతి, పీతల వరలక్ష్మి, కెల్ల కవితా రాణి, సోమాధుల ఆదిలక్ష్మి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## రేపు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం: అచ్యుతరావు



**గరుగుబిల్లి, జూలై 17, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు చినమేరంగిలో జరుగుతుందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు వెల్లడించారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు అంశాల పై చర్చించడం జరుగు తుందని తెలిపారు.ఈవిస్తృతస్థాయి సమావేశంకు మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు, హాజరు కావాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు కోరారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై దాడులు



**విజయనగరం కార్పొరేషన్, జూలై 17, మేజర్ న్యూస్:** విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు పై దాడులు చేపట్టారు. సర్కిళ్ళ వారీగా పారిశుధ్య పర్యవేక్షకులు ఆధ్వర్యంలో ప్రజారోగ్య సిబ్బంది బృందాలుగా వెళ్లి ప్రతి దుకాణాలను తనిఖీ చేశారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగం విక్రయాలు జరిగిన కొన్నిచోట్ల వాటిని స్వాధీనం చేసుకుని అపరాధ రుసుములను విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ వినియోగం విక్రయాలు చేపట్టరాదని అన్నారు. వీటిని గుర్తించినట్లయితే తమ సిబ్బంది వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అపరాధ రుసుములను విధిస్తారన్నారు. అక్టోబర్ రెండో తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి పకడ్బందీ చర్యలు చేపడుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**బొబ్బిలి, జూలై 17: మేజర్ న్యూస్:** హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, బొబ్బిలి వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉప ఖజానా (సబ్ ట్రెజరీ) కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కై మొక్కలు నాటే ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసిందని, ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న హుదా కమిటీని అభినందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉప ఖజానా అధికారి పి.వి పద్మనాభం మాట్లాడుతూ విశుతుల్యమైన గాలిని, స్వచ్ఛమైనదిగా మార్చుటకు మొక్కలు పెంపకం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుదా కమిటీ అధ్యక్షులు రఫీ, జామియా మసీదు కమిటీ అధ్యక్షులు బాషా, హుదా సభ్యులు జాఫర్, బాబ్జి, జావెద్ బాషా,జి.యమ్. ఖాన్, మదీనా, రమణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకై ప్రత్యేకంగా సబ్ కంట్రోల్ ఏర్పాటు



**విజయనగరం క్రైమ్, జూలై 17, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ రెగ్యులేషను చేపట్టేందుకు, వాహనాల రాకపోకలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 17న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ఇటీవల కాలంలో ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంతంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందన్నారు. స్కూల్స్, కాలేజీలు, ఆసుపత్రులు, సినిమా హాల్స్ ఆర్టీసి కాంప్లెక్స్ పరిసరాల్లోనే ఉండడం వలన ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ రద్దీ తరుచుగా ఏర్పడుతుందన్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ రెగ్యులేషను చేపట్టడం కష్టంగా ఉంటుందని, దీనిని అధిగమించడానికి ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ను ఏర్పాటు చేసి, ప్రారంభించామన్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బంది తీవ్రమైన వేసవి, వర్షా కాలంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి ఇబ్బంది లేకుండా సబ్ కంట్రోల్ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అదే విధంగా చిన్న చిన్న దొంగతనాలు, ఈవ్ టీజింగు వంటివి నియంత్రించ వచ్చునన్నారు. ఈ సబ్ కంట్రోల్ రూంలో పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టంను ఏర్పాటు చేసామని, లౌడు స్పీకర్లును ఆర్టీసి కాంప్లెక్సు ఇన్ గేటు, ఔటు గేటు మరియు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసామన్నారు. ఈ సబ్ కంట్రోల్ నుండే వాహనాలకు పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా సూచనలు చేయవచ్చు నన్నారు. ఈ సబ్ కంట్రోల్లో ఒక ఎస్ఐ, ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెచ్సీలు, ముగ్గురు కానిస్టేబుళ్ళు ఉంటారని, వీరు ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా విధులు నిర్వహిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంతంలో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివానరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, టూ టౌన్ సిఐ టీ.శ్రీనివాసరావు, రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ట్రాఫిక్ ఎస్ఐలు భాస్కరరావు, శంబంగి రవి, నూకరాజు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేసిన తెలుగు తమ్ముళ్లు



**పూసపాటిరేగ, జూలై 17, మేజర్ న్యూస్:** నూతన తాసిల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన ఎన్వి రమణ ను మండలానికి చెందిన సీనియర్ తెదేపా నాయకులతో పాటు తెలుగు తమ్ముళ్లు అంతా కార్యాలయంలో ఉన్న తాసిల్దారు రమణను కలిసి సాలువాను కప్పి తాసిల్దార్ కు పరిచయం చేసుకొని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం సర్పంచ్ స్థాయి నుంచి జడ్పిటిసి, ఎంపీపీ, ప్రస్తుత ఎమ్మెల్యే వరకు తామంతా మాజీలం అయినప్పటికీ గతంలో1983 తెదేపా ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే నుంచి కింద స్థాయి వరకు పాలనాపరంగా తామే అధికారులు ఉండేవారు అంటూ తాసిల్దార్ వద్ద తెలుగు తమ్ముళ్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తమకు పాలనాపరంగా ఇటువంటి పదవులు లేకపోయినప్పటికీ తమను చిన్నచూపు చూడొద్దని, తమను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ పరంగా చేయాల్సిన పనుల విషయంలో అలసత్వం వహించరాదంటూ తాసిల్దార్ కు తెలుగు తమ్ముళ్లు మార్గ నిర్దేశం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో వీఆర్వోలు తమను పట్టించుకోవటం లేదని గ్రామాల్లో తెదేపాకు చెందిన వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులను కూడా పరిగణలోకి తీసుకొని సంప్రదించేలా చదవ తీసుకోవాలంటూ తెలుగు తమ్ముళ్లు తాసిల్దార్ కు తమ విన్నపాన్ని విన్నవించారు. అనంతరం తాసిల్దార్ వద్దకు వచ్చిన మాజీ ప్రజా ప్రతినిధులు అందరినీ తెదేపా నాయకులు మహంతి శంకర్రావు, చిన్ను నాయుడులు పరిచయం చేసే ప్రయత్నం చేశారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్ల తో పాటు ఒక సర్పంచ్, మిగిలిన మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిలుగుపేటలో రేషన్ అందించే విధంగా సదుపాయం కల్పించాలి



**పూసపాటిరేగ, జూలై 17, మేజర్ న్యూస్:** మండలంలోని వెల్దూరు పంచాయతీ కేంద్రంలో చౌకధర్ల డిపో ఉన్నప్పటికీ ఈ డిపో పరిధిలో బూరపేట, కాలపు రెడ్డి పేట, వెల్దురు తో పాటు రెండు కిలోమీటర్ల దూరంలో కిలికిపేట గ్రామం ఉందని, ఈ గ్రామానికి చెందిన ప్రజలు రేషన్ డిపో అందుబాటులో లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్న విషయాన్ని తాసిల్దార్ కు గ్రామస్తులు వినతి రూపంలో తాసిల్దార్ కు గురువారం ఫిర్యాదు చేశారు. తమ గ్రామానికి ప్రత్యేకంగా స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేసి డీలర్ కిలుగుపేట లోనే నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా గ్రామస్తులు తాసిల్దార్ కు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనితో తాసిల్దార్ రమణ స్పందించి డీలర్ల సమావేశంలో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటాను అంటూ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మెంటాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా ముసలినాయుడు ప్రమాణం



**మెంటాడ, జూలై 17, మేజర్ న్యూస్:** మండలంలోని మెంటాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా ఆగూరు గ్రామానికి చెందిన గొర్ల ముసలినాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా పిట్టాడ గ్రామానికి చెందిన రెడ్డి ఆదినారాయణ, జయతి గ్రామానికి చెందిన మన్నిపూరి రామ చంద్రుడు ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మండల టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఇలాఉండగా, ఈ అధ్యక్ష పదవి కోసం ముసలినాయుడు, ఆదినారాయణ పోటీపడ్డారు. పార్టీ అధిష్ఠానం ముసలినాయుడు పేరును అధికారికంగా ప్రకటించింది. దీంతో, ఆదినారాయణ కినుక వహించారు. తనను డైరెక్టర్ స్థానానికి పరిమితం చేయడంపై మనస్థాపానికి గురయ్యారు.ఇదే విషయాన్ని ఆయన మండల పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి అసంతృప్తి ని వ్యక్తం చేశారు. దీంతో, అప్రమత్తమైన పార్టీ పెద్దలు ఆదినారాయణను బుజ్జగించే ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ముందుగా అనుకున్న మాటప్రకారం ముందుకెళ్లాలని తెగేసి చెప్పడంతో ఉభయతారకంగా జెంటిల్ మేన్ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చారు. చెరో రెండేళ్లు చొప్పున పదవిలో కొనసాగేలా, మొదటి రెండేళ్లు ముసలినాయుడు, తదుపరి ఆదినారాయణ అధ్యక్షునిగా వ్యవహరించేలా రాజీ కుదిర్చారు.ముసలి నాయుడు ససేమిరా అన్నప్పటికీ,మండల పార్టీ పెద్దలు తమ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తెగేసి చెప్పడంతో జంటిల్ మెన్ ఒప్పందానికి ఒప్పుకోక తప్పలేదని తెలిసింది.ఐతే ఈ విషయాన్ని గోప్యంగా ఉంచాలని కోరినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, రెండేళ్ళ తర్వాత ఆదినారాయణ ఛైర్మన్ అయ్యాక ఖాళీ అయ్యే డైరెక్టర్ స్థానాన్ని తనకు కేటాయించాలని ముసలినాయుడు షరతు విధించారు. మొత్తంమీద కథ సుఖాంతమై ముసలినాయుడు అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సొసైటీ లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను తొలగించి తాను సూచించిన ఒకరిని నియమించాలనే షరతును పార్టీ పెద్దలు తిరస్కరించినట్లు తెలిసింది.ఇలావుంటే, జెంటిల్ మేన్ ఒప్పందం పై మీడియా అడగ్గా, ఛైర్మన్ ముసలినాయుడు సమాధానం దాటవేశారు. అన్నింటికీ అధిష్ఠానం చూసుకుంటుంటుందని చెప్పుకొచ్చారు.సొసైటీలో ప్రస్తుతమున్న ముగ్గురు తాత్కాలిక ఉద్యోగుల కొనసాగింపు పై ఇప్పుడే ఏ నిర్ణయం తీసుకోలేనని, మిగిలిన సొసైటీల్లో ఏ విధంగా జరిగితే, దాన్ని అనుసరిస్తానని ముసలినాయుడు పేర్కొన్నారు.

## రైతులు పంటల బీమా చేసుకోవాలి




**నెల్లిమర్ల, జూలై 17, మేజర్ న్యూస్:** రైతులు పంటల బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి సూచించారు. మండలంలో సీతారామునిపేట రైతు సేవా కేంద్రం పరిధి రైతులకు ఖరీఫ్ పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ పంటల బీమా కోసం రైతులు ఎకరానికి రూ.200 ఆగస్టు 15 తేదిలోగా సిఎస్ సి ద్వారా చెల్లింపులు చేయాలని సూచించారు. జిల్లా శిక్షణా కేంద్రం కోఆర్డినేటర్ కె భారతి నారుమడి యాజమాన్యం, వరిపంటలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఎఓ కె గోవిందమ్మ మాట్లాడుతూ రైతులు విధిగా విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కె బంగార్రాజు, ఎఇఓలు నాగరాజు, బి రమేష్, కె సత్యకుమార్ యాదవ్, ఉమామహేశ్వరరావు, నాయకులు రామారావు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీలు



**లక్కవరపుకోట, జూలై 17, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎల్కోట హ స్టల్ జంక్షన్ వద్ద ఎస్సై నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి పాత ఫైన్ లను కట్టించడం తో పాటు కొత్త చలనాలు పది మందికి విధించారు ఈ సందర్భంగా ఎస్సై నవీన్ పడాల్ మాట్లాడుతూ వహన దారులు విధిగా అన్ని పేపర్లు కలిగి ఉండాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నియమిత వేగంలోనే ప్రయాణం చేయాలని అక్రమ మద్యం రవాణా గంజాయి వంటి వాటికి పాల్పడకూడదని సూచించారు తాగి వాహనం నడిపితే జరిగే అనర్థాలపై వాహన్దారులకు అవగాహన కల్పించారు రోడ్డుపై నిరంతరం పోలీసుల ఆలాగే సి సి కెమెరా ల నిగా ఉంటుందని ఎటువంటి తప్పుకు పాల్పడిన పట్టుబడతారని ఇది గుర్తుపెట్టుకుని వాహందాలు వ్యవహరించాలని సూచించారు

## సూపర్ -6 పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**రామభద్రపురం, జూలై 17, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రజలకు ఏడాది పరి పాలనలో భాగంగాసూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వా కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రంమండల కేంద్రంలో చందానవీధి, అగుర వీధి, కనిమెరక వీధుల్లో సు పరిపాలన కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ, అలాగే తల్లికి వందనం కింద ఎంతమంది చదువుకున్న పిల్లలు ఇంట్లో ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు తల్లుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు త్వరలో అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చేనెల ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిదర్శనంగా చెప్పుకోవచ్చునని ఆదరించిన మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, దేశం పార్టీ నాయకులు కనిమేరక వెంకటి, నాగేశ్వరరావు, నల్ల భాస్కరరావు, నడిపల్లి నాగు, చింతల అప్పలనాయుడు, మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్‌తో గౌరీనాయుడు ప్రత్యేక భేటీ



**లక్కవరపుకోట, జూలై 17: మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన పి.వి.యన్. మాధవ్ ని కిత్తన్నపేట యువ సాహితీవేత్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ కోఆర్డినేటర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, డాక్టర్ కిలారి గౌరీ నాయుడు విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రథసారధిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యానని గౌరీనాయుడు అన్నారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి సంబంధించి పలు అంశాలను గౌరీ నాయుడు మాధవ్ తో చర్చించారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నిమిత్తం ఉత్తర్వులు జారీ చేయుటకు బిజెపి మంత్రివర్యులు, కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో చర్చించి ఫెలోషిప్ మంజూరు చేయుటకు సహకారాన్ని అందించాలని మాధవ్ ను ప్రత్యేకంగాకోరడం జరిగిందని గౌరీ నాయుడు తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం తరపున భారతీయ జనతా పార్టీ సహకారాన్ని అందిస్తుందని మాధవ్ హామీ ఇచ్చినట్లు గౌరీనాయుడు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పనిచేసిన కాలంలో వారితో ఉన్న అనుబంధాన్ని గౌరీ నాయుడు గుర్తు చేసుకున్నారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, పరిశోధనా రంగాలలో గౌరీనాయుడు చేస్తున్న కృషిని గుర్తించి ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యారంగ అభివృద్ధికి సూచనలు సలహాలు అందించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళతానని ఈ సందర్భంగా మాధవ్ భరోసా కల్పించినట్లు గౌరీ నాయుడు పేర్కొన్నారు.

# అర్హులను పథకాలకు లబ్ధిదారులుగా గుర్తించాలి



**చీపురుపల్లి జూలై 17 మేజర్ న్యూస్:** అర్హతలు ఉన్నా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు దూరంగా ఉన్న కుటుంబాలను గుర్తించి లబ్ధిదారులుగా చేయడంలో సమాఖ్య సంఘాలు కృషి చేయాలని వెలుగు ఏపీఎం ఎన్ అప్పలనాయుడు కోరారు. మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సమృద్ధ స్థాపక ప్రణాళిక ( వీపీఆర్పీ)పై 2025- 2026 వ సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక తయారీ పై గ్రామ సంఘ అధ్యక్షులకు, వివోఏలకు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గల మహిళా సంఘ సభ్యుల యొక్క అవసరాలు రేషన్ కార్డు, జాబ్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఉజ్వల పథకం, భీమా వంటి పథకాలు లేనివారిని గుర్తించడం, వారి జీవనోపాధి అవసరాలను గుర్తించడం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి గ్రామసభలలో చర్చించి (జీపీడీపీ) పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు అనుసంధానం చేయుటకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అప్పలనాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ సి దుర్గాప్రసాద్, సీసీలు వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వంచన బాబు ష్యూరిటీ... అబద్ధాలు గ్యారెంటీ: రాజన్నదొర



**పాచిపెంట / సాలూరు, జూలై 17, మేజర్ న్యూస్:** సాలూరు మండలంలో మరిపల్లి పంచాయతీలో జరిగిన ఇంటింటికి వంచన బాబు ష్యూరిటీ-అబద్ధాలు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను, పథకాలు,హామీలు ఇవ్వడంలో చేసిన మోసాలను వివరించిన లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం%ఉ%మాజీ గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు పీడిక.రాజన్నదొర. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెమోలిచ్చి మ..మ అనిపించారు

### మెగా పిటిఎం రోజున అత్యుత్సాహం ప్రదర్శించిన హెచ్ఎంపై చర్యలేవి.?

### సదరు ప్రధాన ఉపాధ్యాయుడికి రాజకీయ లింకులు.?



**మక్కువ, జూలై 17(మేజర్ న్యూస్) :-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ రోజున పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం మార్కొండ పుట్టి మోడల్ ప్రైమరీ పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు మండల వెంకట్రావు అత్యుత్సాహం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. కార్యక్రమంలో భాగంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం తో విద్యార్థుల చేత, వారి తల్లిదండ్రులకు పాదాభివందనం కార్యక్రమం నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నిర్వహించిన సంగతి తెలిసిందే.! విమర్శలకు దారి తీసిన ఈ సంఘటనకు సంబంధించి విద్యాశాఖ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల వెంకటరావుతో పాటు మరో ముగ్గురు సహచర ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసి మెమోలు జారీ చేసి మ..మ అని చేతులు దులుపుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు ప్రధానోపాధ్యాయుని చర్యల కారణంగా సహచర మరో ముగ్గురు ఉపాధ్యాయులకు మెమో జారీ చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. పాఠశాలకు సుప్రీం అయిన ప్రధానోపాధ్యాయుడు ఆదేశాల మేరకే మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో అభం.. శుభం తెలియని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా మండుటెండర్లో రోడ్డు పాలు చేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయిని ఆదేశాల మేరకే సహస్ర ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నట్టు తెలియ వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అత్యుత్సాహం కారణంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమం రోడ్డు పాలు అయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. తను ఏదో ఘనకార్యం సాధించినట్టు నడి రోడ్డుపై నిర్వహించిన కార్యక్రమాన్ని వీడియోలో చిత్రీకరించి , సాక్షాత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయుడే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మరో విశేషం. సదరు వీడియో అనేక విమర్శలతో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఈ నేపథ్యంలో పలు దిన పత్రికల్లో సదరు ప్రధానోపాధ్యాయులు సాధించిన ఘనతను ప్రచురించాయి. పత్రికలో వచ్చిన కథనానికి విద్యాశాఖ కాస్త తాఫీగా తప్పనిసరి పరిస్థితిలో స్పందించిందన్న విమర్శ లేకపోలేదు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి మార్కొండ పుట్టి ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు సహచర మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులకు కూడా విద్యాశాఖ అధికారులు మెమోలు జారీ చేసి మ..మ అనిపించి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా మండుటెండలో దూళితో నిత్యం వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై అత్యుత్సాహం ప్రదర్శించి కార్యక్రమం నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల వెంకట్రావుపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు వైయస్సార్సీపి పార్టీ నాయకులతో అంట కాగిన సదరు ప్రధాన ఉపాధ్యాయుడు తీరుపై విద్యాశాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# నియోజకవర్గ సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమీక్షా సమావేశం



**పాచిపెంట/సాలూరు, జులై 17,మేజర్ న్యూస్:** స్త్రీ, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ఈరోజు సాలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు మరియు టిడిపి పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుతం అమలులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు, వారి పురోగతి, అలాగే కొత్తగా చేపట్టవలసిన ప్రాజెక్టులపై సమగ్ర చర్చ జరిగింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, పిల్లల సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రివర్యులు అధికారులను ఆదేశించారు.

## సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు

మౌలిక సదుపాయాలపై దృష్టి: గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థలు, రహదారి మరమ్మత్తులు మరియు విద్యుత్ వసతులపై సమీక్ష జరిగింది. కొన్నిచోట్ల పనిచేస్తున్న ప్రాజెక్టుల పురోగతి మందగించిందని గుర్తించి, అధికారులకు స్పష్టమైన టైమ్‌లైన్ ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య రంగ అభివృద్ధి: ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు సబ్ సెంటర్లలో సిబ్బంది నియామకం, వైద్య పరికరాల సరఫరా మరియు మొబైల్ వైద్య వాహనాల వినియోగంపై దృష్టి సారించారు. విద్యా రంగం: గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణ, డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు, విద్యార్థుల ఉపాధ్యాయ నిష్పత్తి మెరుగుపరచడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. విద్యార్థులకు సైకిళ్లు, యూనిఫాములు, న్యూట్రిషన్ ఫుడ్ సరఫరా పట్ల మంత్రివర్యులు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. మహిళల సాధికారత: ఆత్మా సదృశంగా గిరిజన మహిళల కోసం స్వయం సహాయ సంఘాలకు ఫైనాన్షియల్ సపోర్ట్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. మహిళల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి మరియు ఆదాయ వనరులు: ఇతర శాఖల సహకారంతో గిరిజనులకు ఆదాయాత్మక ఉపాధి కల్పించేందుకు అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ ఆధారిత కర్షక ఉత్పత్తుల ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు కేవలం కాగితాల మీద కాకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా అనుభూతి కలిగేలా ఉండాలి. గ్రామాల అభివృద్ధికి ప్రతి అధికారి సమయపాలన పాటించాలి. గిరిజనుల సంక్షేమం, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశాలు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ కలసి పని చేస్తేనే సాలూరు నియోజకవర్గం రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుంది, అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చెప్పారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట / సాలూరు, జూలై 17, మేజర్ న్యూస్:** సాలూరు పట్టణంలోని 29 వ వార్డులో "ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలి అడుగు 4.1" కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. పూల వర్షం కురిపిస్తూ, మేళ తాళాలు మోగిస్తూ, హారతులు ఇస్తూ ప్రజలు మంత్రి ని ఘనంగా ఆహ్వానించారు. మహిళలు పూలు చల్లి, బొట్లు పెట్టి స్వాగతం పలికారు. ఇది మంత్రి పట్ల ప్రజల ప్రేమాభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ఇంటింటికీ ప్రత్యక్షంగా వెళ్లిన మంత్రి ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలపై చర్చించారు

# ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టిన చింతకాయల పద్మావతి

## - ఆసుపత్రి పై ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలి



**నర్సీపట్నం, జూలై 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రభుత్వ ఎన్టీఆర్ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం ఉదయం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, వార్డు కౌన్సిలర్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యురాలు చింతకాయల పద్మావతి ఆకస్మికంగా సందర్శించి విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఆమె ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, శానిటేషన్ పరిస్థితులను పర్యవేక్షించారు. ప్రతీ వార్డులోని మరుగుదొడ్లు, చేతులు కడుకుకునే ప్రాంతాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. త్రాగునీటి వద్ద శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం డయాలసిస్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, సదుపాయాలపై ఆరా తీశారు. ఇటీవలి కాలంలో ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ అంశాలపై పలు ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావిస్తూ, ఇకపై అటువంటి ఫిర్యాదులకు ఆస్కారం ఉండకూడదని ఆసుపత్రి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టితవ్వకాలును పరిశీలించిన అన్నంరెడ్డి అదీప్ రాజ్



**సబ్బవరం, జూలై 17, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో పెద్దగొల్లలపాలెం గ్రామ పంచాయతీలో సీనియర్ నాయకులతో కలిసి రాయపురాజు చెరువును రాత్రి వేళల్లో యంత్రాలతో అక్రమంగా తవ్విన చెరువు ప్రదేశమును పరిశీలించడం జరిగింది. అదీప్ రాజ్ మాట్లాడుతూ ఆయాకట్ట రైతులకోసం వాడుకోవాల్సిన మట్టిని కూటమినాయకులతో వాళ్ళ స్వలాభం కోసం ఏటువంటి పెర్మిషన్లు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వుకొనిసంపదసృష్టిస్తున్నారు. మైనింగ్,రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని నిందితుల పైన తగిన చర్యలు తీసుకోలేనియెడల పై అధికారులు దృష్టికి తీసుకువెళ్తాం అని అన్నారు.

# ఓమ్మివానిపాలెం స్మశాన వాటికలో బోర్ వెల్



**సబ్బవరం, జూలై 17, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని అంతకాపల్లి పంచాయతీ శివారు ఓమ్మివానిపాలెం గ్రామం స్మశాన వాటికలో నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్న ప్రజలును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చొరవతో ఎంపీపీ నిధుల నుంచి స్థానిక ఎంపీటీసీ సభ్యులు చొక్కాకులు గోవింద సహకారం తో ఓమ్మవానిపాలెం గ్రామం స్మశాన వాటిక లో బోర్ వెల్ నిర్మాణ పనులును జనసేన నాయకులు పల్లా రమణ, గ్రామ పెద్దలు గురువారం ప్రారంభించారు. అలాగే గొర్లివానిపాలెం గ్రామంలో ఎంపీపీ నిధులతో స్మశాన వాటికలో బోర్ వెల్ నిర్మాణ పనులు ఎంపీటీసీ గొర్లి చైతన్య ప్రారంభించారు. ఈ బోర్వెల్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గ్రామ పెద్దలు రొంగలి దేమడుబాబు, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహమూర్తి, సబ్బవరపు గాంధీ, సబ్బవరపు ముత్యాల నాయుడు, కిల్లి సూర్యనారాయణ, కే. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికులుకు ఉన్న హక్కులు కనిష్ఠ వేతనం 307 రూపాయలు

## - లబ్ధిచేకురే విదంగా అవగాహనా కార్యక్రమం







**సబ్బవరం, జూలై 17, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం అసకపల్లి పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం లో బాగంగా సోషల్ ఆడిట్ ఐ ఈ సి ( ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్) టీం ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , కమీషనర్ మరియు ఏ పి ఎస్ ఎస్ ఏ ఏ టి డైరెక్టర్ జి శ్రీకాంత్ , ఆదేశాలుమేరకు ఉపాధి శ్రామికులుకు ఉన్న హక్కులు కనిష్ఠ వేతనం 307 /- రూపాయలు లబ్ధిచేకురే విదంగా అవగాహనా కార్యక్రమం లో బాగంగా పి ఆర్ ఏ మ్యాప్ (గ్రామీణ భాగస్వామ్య అంచనా పటం) ఉపాధి శ్రామికులతో అవగాహనా ర్యాలీ కార్యక్రమం. గ్రామసభ కార్యక్రమం . ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సర్పంచ్ కర్రి నర్సింగరావు, వైస్ సర్పంచ్ కరణం సురేష్, ఎంపీటీసీ కర్రి అప్పారావు, వార్డు మెంబెర్స్,అధికారులు. ఎం పి డి ఓ పద్మజ ,ఈ ఓ పి ఆర్ టి ,సెక్రటరీ లావణ్య వి.ఆర్.ఓ ఈశ్వరరావు, ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి ఓ వసంత కుమార్,ఈ సి బాలాజీ ,టీ ఏ ఎస్ దాస్, గోపాల్,ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీను , వి ఆర్ పి సన్యాసి రావు .సోషల్ ఆడిట్ ) టీం.బి దాసు ,ఎం గోవింద్ ,ఆర్ రమేష్ ,డి శ్రీరామూర్తి ,వై శ్రీను , తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత థైలేరియా వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**కశింకోట, జూలై 17, మేజర్‌న్యూస్:** సంకరజాతి పశువులకుతప్పనిసరిగా థైలారియా టీకాలు వేయించాలని అనకాపల్లి జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డా.బి.రామ్మోహన్ రావు తెలిపారు. గురువారం కశింకోట గ్రామంలో పశువుల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మూడు నెలలు వయసు దాటిన సంకరజాతి పశువులన్నింటికీ ఈ టీకాలు వేయించాలని కోరారు. గోమార్లు కుట్టడం వల్ల థైలేరియా వ్యాధి సోకుతుందని దానివల్ల జ్వర తీవ్రత,పాల దిగుబడి తగ్గిపోవడం,లింఫ్ గ్రంథులు వాచిపోవడం,రక్తహీనత కారణంగా పశువు చిక్కిపోవడం చివరగా శ్వాస ఆడక పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి సంకరజాతి, విదేశీ జాతి పశువులలో ఎక్కువ తీవ్రంగా ఉంటుంది. అందుకే ప్రతి ఒక్క పశువుకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసింకోట పశువైద్యాధికారిని డా.సిహెచ్.చైతన్యమని, పశుసంవర్ధక సహాయకుడు బి.ఈశ్వరరావు, గోపాలమిత్ర మల్లేష్,రైతులు పాల్గొన్నారు.

# కశింకోట తహసీల్దారుగా తిరుమలరావు బాధ్యతలు స్వీకరణ



**కశింకోట, జూలై 17, మేజర్‌న్యూస్:** కశింకోట మండల తహసీల్దార్ గా చింతా తిరుమలరావు గురువారం బాధ్యతలు స్వీకరి కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,విఆర్వోలు నారాయణరావు,ప్రసాద్, పృద్వి, ఉదయ్, శివాజీ, శ్రీను తదితరులు,రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తిరుమలరావు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూపరంగా సేవలందిఇస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో మాట్లాడుతూ కసింకోట మండల రెవెన్యూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విఆర్వో మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు పరిష్కారీంచాలని వీఆర్వోలకు సూచించారు. తిరుమల రావు అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం పనిచేసి బదిలీల ప్రక్రియలో భాగంగా కసింకోట తహసీల్దారిగా బాధ్యతలు చేపట్టారు. ఎంతవరకు ఇక్కడ పనిచేసిన జి.సత్యనారాయణ అచ్చుతాపురం మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడాలి




**పలాస, జూలై 17, మేజర్‌న్యూస్:** బలవంతపు భూసేకరణ కు వ్యతిరేకంగా పోరాడాలని,ఏరో స్పేస్ పార్కు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన కర్ణాటక రైతాంగ పోరాట స్ఫూర్తితో కార్గో ఎయిర్ పోర్ట్ బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్ రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల.అజయ్ కుమార్,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కె.బాలాజీ రావు,తమ్మినాన.భాస్కరరావు,సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పిలుపునిచ్చారు.గురువారం పలాస సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ణాటక లో ఏరో స్పేస్ పార్క్ భూసేకరణకు వ్యతిరేకంగా 1198 రోజులు పాటు పోరాడి భూ సేకరణ నిర్ణయాన్ని త్రిప్పి కొట్టిన రైతాంగానికి అభినందనలు తెలిపారు. రైతులు సాగించిన తీవ్ర నిరసనలు,ఐక్య పోరాటాల ఫలితంగా అక్కడ ప్రభుత్వం భూసేకరణ నిర్ణయాన్ని ఉప సంహరించు కుందని వారన్నారు.దేశవ్యాప్తంగా బలవంతపు సేకరణకు వ్యతిరేకంగా పోరాడే రైతాంగ ఉద్యమాలకు ఈ విజయం చాలా ఉత్సాహం ఇస్తుందని,ఈ చారిత్రక పోరాటం స్ఫూర్తితో రైతులు బలవంతపు భూసేకరణకు,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్దానం తీర ప్రాంతంలో మన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో బలవంతపు భూసేకరణకు పూను కొంటుందని చట్ట వ్యతిరేకంగా రైతుల అభిప్రాయం తెలుసుకోకుండా వారి భూములను సర్వే చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.పచ్చని ఉద్దానం విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందని ప్రజల ప్రయోజనాలకి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం విచారకరమని అన్నారు.ఎవరు ఎన్ని ఆందోళనలు,ధర్నాలు చేసిన ఎయిర్ పోర్ట్ నిర్మాణం ఆగదని స్థానిక ఎమ్మెల్యే ప్రకటన రైతులని రెచ్చగొట్టే విధంగా ఉందని, రైతుల వ్యతిరేకతని,వారి అభిప్రాయాలని పరిగణలోకి తీసుకోవడం శ్రేయస్కరమని అన్నారు.ఉద్దాన తీర ప్రాంతంలో పచ్చని జీడి, కొబ్బరి,పనస,మునగ మొదలగు చెట్లు వారి జీవనోపాధికే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని అలాంటి భూములు కార్గో ఎయిర్పోర్ట్ కోసం సేకరించి అదే అభివృద్ధి అని చెప్పడం ఎంతవరకు సబవని అన్నారు.ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో సుమారు 1400 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పచెబుతుందని అక్కడ ఏర్పాటు నిర్మిస్తే ఏ విధమైన అభివృద్ధి జరుగుతుందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. అభివృద్ధి అంటే రైతుల భూములు బలవంతంగా లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కాదని ప్రజలు జీవనోపాధిని దెబ్బతీసే అభివృద్ధిని మాకు అవసరం లేదని రైతులు ఎనిమిది నెలలుగా పోరాడుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.అభివృద్ధి అంటే ఈ ప్రాంతంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నిర్మించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని,రైతుల భూములకు సాగునీరు అందించాలని అన్నారు.ఈ ప్రాంతంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తే చూస్తూ ఊరుకోమని కర్ణాటక ఏరో స్పేస్ పార్కు రైతులు పోరాట స్ఫూర్తితో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# లింగ నిర్ధారణ నేరం - ఆర్‌డీవో హెచ్చరిక



**శ్రీకాకుళం, జూలై 17, మేజర్‌న్యూస్:** లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం ఆర్‌డీవో సాయిప్రత్యూష తెలిపారు. గురువారం ఆర్‌డీవో కార్యాలయంలో నిర్వహించిన సబ్-డిస్ట్రిక్ట్ లెవెల్ అప్రోప్రియేట్ అథారిటీ, కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ప్రసూతి ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు లింగ నిర్ధారణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ నేరం పై హోర్డింగులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించే సదస్సులు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ పైడి స్వర్ణలత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. మేరీ కాథరిన్, డిప్యూటీ మాస్మీడియా అధికారి మహంతి వెంకటేశ్వరరావు, సీపీ రమణమూర్తి, అడ్వకేట్ విజయలక్ష్మి, సోషల్ వర్కర్ లిడియా, మంతెన వెంకటస్వామి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయలక్ష్మి, పి. మోహిని తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఆమదాలవలస, జూలై 17, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న జీ. కే వలస ఫీడర్ లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. కొత్తవలస, పాతూరు, నిమ్మతోర్లాడ, జీ. కే వలస, కొరపాం, చేపనపేట గ్రామాల్లో విద్యుత్ లైన్ల మార్చుట, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు నిర్వహణ కొరకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

# ఇంటింటికి సుపరి పాలనలో తొలి అడుగు



**నందిగాం, జూలై 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు నందిగాం మండలంలో గల దేవళభద్ర పంచాయతీ లో వంశధార మాజీ చైర్మన్ మల్ల బాలక్రిష్ణా ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సర్లనా సుజాత, ప్రసాద్ (నారాయణ రావు) కార్యకర్తలు కలిసి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో పిఎసిఎస్ సేవలు



**ఆమదాలవలస, జులై 17, మేజర్‌న్యూస్:** రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ పిఎసిఎస్ ద్వారా సేవలు అందించాలని ఎమ్మెల్యే సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. కృష్ణాపురం పిఎసిఎస్ నూతన అధ్యక్షురాలుగా శిమ్మ మాధవి నియామకం కావడంతో గురువారం ఆమదాలవలస పట్టణంలో ఉన్న పిఎసిఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ కల్పించిన బాధ్యతలను రైతులందరికీ సక్రమంగా సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా గత వైకాపా పాలనలో జిల్లాలోఎన్నో సహకార సంఘాల పాలకవర్గాలు అధికారులు కలసి నిధుల దుర్వినియోగంతో పాటు రైతులను తప్పుదోవ పట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరికీ ప్రభుత్వం నుండి రావలసిన వ్యవసాయ రుణాలు, ఇతర పథకాలు అందించడానికి నిరంతరం శ్రమించాలన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ప్రోత్సాహాలను సకాలంలో అందేటట్లు చేయడానికి కృషి చేస్తానని కృష్ణాపురం పిఎసిఎస్ చైర్పర్సన్ శిమ్మ మాధవి అన్నారు. రైతులకు తన సేవలు అందిస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సూరపు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేనిచంద్రశేఖర్, డైరెక్టర్లు చిన్నారావు, దశరథ, సీఈఓ వెంకట్రావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోపరుచుకోండి



**రావికమతం, జూలై 17, మేజర్‌న్యూస్:** ఈనెల 19న చోడవరం డిగ్రీ కాలేజీ ఆవరణలో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని ఎండిఓ కే వెంకన్న బాబు డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామిలు గురువారం తెలిపారు. ఈ మేళాలో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 1740 మంది నిరుద్యోగులకు అర్హత ఆధారంగా జాబ్ ఇవ్వనున్నారని వీరు తెలిపారు . పదవ తరగతి నుంచి డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగులు ఈ మేళాకు తరలి వెళ్లలని కోరారు.

## అనాథ కుటుంబానికి ఆసరాగా సత్యసాయి సేవా సంస్థ



**దేవరాపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి గ్రామం లో శారద నది ఒడ్డున సీసాలు, కాగితాలు ఏరుకుని జీవిస్తున్న కుటుంబానికి సత్యసాయి సేవాసంస్థ అండగా నిలిచింది.మానవ సేవయె - మాధవసేవ,అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు అని సత్యసాయిబాబా చూపిన మార్గములో సేవలు చేస్తున్నామని అనకాపల్లి సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షులు కశిరెడ్డి అప్పలనాయుడు అన్నారు.ప్రతి నెలా నారాయణ సేవల్లో భాగంగా ఈ కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందిస్తామని సత్యసాయి సేవాసంస్థల జోనల్ ఇంచార్జ్ సీహెచ్.వి.రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలో సేవాదళ్ సభ్యులు పెంటారావు, జగన్నాథం,నాయుడు,రమామణి, బాలవికాస్ విద్యార్థి వెంకటసాయి పాల్గొన్నారు.

## క్లోరినేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### - అలమండ సర్పంచ్ దాడి జగన్



**దేవరాపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ ప్రజలకు మెరుగైన త్రాగునీటిని అందించేందుకు మండలంలోని ఎం.అలమండ గ్రామ సర్పంచ్ దాడి జగన్నాథరావు(జగన్) గురువారం చర్యలు చేపట్టారు. పంచాయతీలో గల మూడు వాటర్ ట్యాంకులకు ఇన్ లైన్ క్లోరినేషన్ బిగించి, ప్రజలందరికీ ఆరోగ్యకరమైనటువంటి మంచి నీటిని అందించేందుకు, పైప్ లైన్ ఏర్పాటు చేసి, ఈ వ్యవస్థను ప్రారంభించారు. దీంతో పంచాయితీ వాసులకు ఆరోగ్యకరమైనటువంటి వాటరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట అంగన్వాడీ పోస్టుపై దుష్ప్రచారం



**అచ్యుతాపురం, జూలై 17, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలోని అంగన్వాడీ పోస్టును ఎమ్మెల్యే సోదరులు అమ్ముకున్నారని వచ్చిన ఆరోపణలను స్థానిక నేతలు తీవ్రంగా ఖండించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణలు చేయడంపై వారు క్షోభ వ్యక్తం చేసి, తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమన్నారు. అంగన్వాడీ పోస్టు ఖాళీ ఉన్నపుడు అర్హులలో ఒకరిని ఎంపిక చేసే ప్రక్రియ కఠినమైన నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అచ్యుతాపురం వెదురువాడ ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తులు ఈ పోస్టు విషయంలో వదంతులు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని నేతలు ఆరోపించారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన వారు కులచిచ్చులను రగులిస్తున్నారని కూడా విమర్శించారు. దర్యాప్తు అధికారిపై అవమానకరంగా మాట్లాడడమే భూకబ్జాలకు పాల్పడిన వారిని ఊపందించిందని ప్రశ్నించారు. ఈ ఆరోపణలకు తగిన ఆధారాలు లేకుంటే, చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దుర్బుద్ధి కలిగిన వ్యక్తులు అంగన్వాడీ సర్కుల్ని పిల్లలకు ఎలా అందిస్తారనే నమ్మకం లేదని తెలిపారు.విలేకరుల సమావేశంలో జనపరెడ్డి శ్రీనివాసరావు, కొరుపోలు చిన్నారావు, ద్వారపురెడ్డి బాబ్జి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి చెత్తను విధిగా సేకరించాలి



**రావికమతం, జూలై 17, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ పిడింపాలెం, కుంజు ర్తి తదితర గ్రామాల్లో పారిశుధ్య పనులను గురువారం డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పారిశుధ్య సిబ్బంది చెత్తను సేకరిస్తున్నది లేనిది ప్రశ్నించారు, విధులు డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నది లేనిది ఆరా తీశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేర్వేరుగా చేసి క్లాత్ మిత్రలకు అందజేయాలని కోరారు. అలాగే సంపద తయారీ కేంద్రంలో సిద్ధమైన వర్మి కంపోస్ట్ ఎరువు కిలో 8 రూపాయలు చొప్పున అమ్ముతున్నామని తెలిపారు. దీనిని కొనుగోలు చేసి పూల మొక్కలు బండ్ల మొక్కలకు ఎరువుగా వాడి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చాలని కోరారు. అంతకుముందు ఈ గ్రామాల పాఠశాలలు తనిఖీ చేసి విద్యార్థులకు పలు సూచన చేశారు.

## ఇకపై అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు

### పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేంద్రన్ వెల్లడి




**విశాఖపట్నం, జులై 17, మేజర్‌న్యూస్:** దేశ ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర మరింత కీలకమవుతోందని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. సురేంద్రన్ పేర్కొన్నారు. 'వికసిత భారత్ 2047' లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థిరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి బ్యాంకులు ప్రధాన శక్తిగా పనిచేస్తున్నాయని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశాఖపట్నం సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రిటైల్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇప్పటి బ్యాంకులు కేవలం డిపాజిట్‌లు తీసుకొని రుణాలు ఇచ్చే సంస్థలుగా కాకుండా, దేశ అభివృద్ధికి పునాది వేస్తున్న శక్తులుగా మారాయి. గృహ రుణాలు ఆస్తి సృష్టితో పాటు కుటుంబ సంక్షేమం, ఆర్థిక క్రమశిక్షణకు దోహదం చేస్తాయి అని తెలిపారు. నిర్మాణ, ఆటోమొబైల్, పునరుత్పాదక ఇంధన రంగాలకు చెందిన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ, వాహన, తనఖా రుణాలు, రూఫ్‌టాప్ సోలార్ ఫైనాన్సింగ్, డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై వివరాలు ఇచ్చారు.

కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ ఛైర్మన్ వి.ధర్మేందర్ మాట్లాడుతూ %-% రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా కోలుకుంటోంది. స్వయం ఉపాధి నిపుణులు, చిన్న వ్యాపారుల కోసం సౌకర్యవంతమైన ఈ.ఎం.ఐ. ల అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడ్డారు. అలాగే బ్యాంకులు కస్టమర్ సర్వీసింగ్‌లో కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్, విశాఖపట్నం సర్కిల్ హెడ్ డీజీఎం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్నకు కృతజ్ఞతలు తెలిపిన రుత్తల కృష్ణ



**నర్సీపట్నం, జూలై 17 మేజర్‌న్యూస్:** నర్సీపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గా ఇటీవల నియమితులైన రుత్తల కృష్ణ గురువారం సాయంత్రం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను ఆయన స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు..

ఈ సందర్భంగా రుత్తల కృష్ణ గారు గౌరవ స్పీకర్ గారికి పుష్పగుచ్ఛం అందించి, తనకు కలిగిన కొత్త బాధ్యతల గురించి తెలియజేశారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పని చేస్తానని, రైతుల అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు పలు కీలక సూచనలు చేశారు. బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలు నేరుగా రైతులకు సకాలంలో అందాలనీ, మధ్యవర్తుల మాఫియా నివారణకు చొరవ తీసుకోవాలనీ, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలనీ ఆయన సూచించారు. యువతకు వ్యవసాయరంగంలో ఆదాయ మార్గాలు పెంపొందించేలా కొత్త పథకాలను ప్రవేశపెట్టాలని అన్నారు.

పి.ఏ.సి.ఎస్ బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభాలని, అవి ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలని స్పీకర్ గారు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రుత్తల కృష్ణ గారు రైతు సంక్షేమం కోసం నిరంతరంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, రావాడ నాయుడు, లాలం మురళీకృష్ణ, టిడిపి వార్డ్ ఇన్చార్జిలు నాయకులు పలువురు నేతలు, పిఏసిఎస్ సీఈవో పైడిరాజు బ్యాంకు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి

## - పలాస మున్సిపల్ కార్మికులు డిమాండ్




**పలాస, జూలై 17, మేజర్‌న్యూస్:** గతంలో జరిగిన సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగి గురువారం నాటికి రెండవ రోజుకు చేరింది.గతంలో సమస్యలు పరిష్కారం చేయాలని 17 రోజులు సమ్మె చేపట్టామని ఆ సందర్భంగా ప్రభుత్వం పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికి రెండు ఏళ్ళు గడచినా ఇప్పటికీ పరిష్కరించలేదని రెండవ రోజు సమ్మె లో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె వెంకట్,సి హెచ్ మురగన్,యం రవి మాట్లాడుతూ గత సమ్మెలో అంగీకరించిన వాటిలో రిటైర్ అయిన,చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇస్తామని, గ్రాట్యుటి చెల్లిస్తామని, దహన సంస్కారం ఖర్చులు పెంచుతామని ఒప్పందం లో ఉందని అన్నారు.కార్మికులు చనిపోయిన సందర్భంలో ఎక్స్‌గ్రేషయో చెల్లిస్తామని, వేతనాలు పెంచే విషయం పరిశీలనలో ఉందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆప్ కాస్ విధానం రద్దు చేసి కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ సమస్యలుపై రెండు రోజులు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో యస్ శంకర్,ప్రకాష్ ముఖి,యస్.రమేష్,కె.ఈశ్వరరావు,బాలకృష్ణ,తిరుపతి,దివాకర్,గులాబీ,పార్వతి,పాపమ్మ తదితరులు తో పాటు మున్సిపల్ శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎరువుల గోదాంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**ఆమదాలవలస, జూలై 17, మేజర్‌న్యూస్:** ఆమదాలవలసలో హోల్ సేల్ ఫెర్టిలైజర్ డీలర్ వైశ్యరాజు శ్రీరామరాజు, ఇతర హోల్ సేల్ గోడౌన్ల ల్లో గురువారం విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో ఉన్న ఎరువుల నిల్వలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువుల నిల్వలలో ఎప్పటికప్పుడు ఓ ధ్రువ పత్రాలలో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయప్రసాద్, విజిలెన్స్ సీఐ ఆడారి సంతోష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన రావు, డిఏఓ కార్యాలయం వ్యవసాయ అధికారి సురేష్, ఏఈఓ సంతోష్ ఉన్నారు.

# పిఎసిఎస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సొసైటీ ఆవరణంలో నరసన్నపేట మండలం, నరసన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ చైర్మన్ గా ఇసా అప్పారావు డైరెక్టర్లుగా సరిపల్లి మధు, బండి పాపారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిఎసిఎస్ కార్యవర్గాలు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని, సకాలంలో రుణాల మంజూరుతో పాటు రైతులు అవసరమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన రాష్ట్ర బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి ,సూరపు నారాయణదాసు, జామి వెంకట్రావు, గొద్దు చిట్టిబాబు , మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , కత్తిరి వెంకటరమణ, పోలాకి సారవకోట పిఎసిఎస్ చైర్మన్లు భైరి భాస్కరరావు సురవరపు తిరుపతిరావు, పూతి రమణ , అడపా చంద్రశేఖర్ , బలగ ప్రహర్ష ,వూన్న పెద్దబాబు , సాసుపల్లి కృష్ణబాబు మరియు నరసన్నపేట మండలం సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు డీసీసీబీ బ్యాంకు సీఈఓ,డీజీయమ్ , సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు సంజన ప్రియ ఎంపిక



**ఆమదాలవలస, జూలై 17, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో ఉన్న కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన యారబాటి సంజన ప్రియ నవోదయ కు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ బెవర హరి నారాయణ గురువారం తెలిపారు. నవోదయ ఆరవ తరగతి ప్రవేశానికి మూడో లిస్ట్ ఫలితాలలో సంజన ప్రియ 2025-26 సంవత్సరానికి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.ఈ సంవత్సరం కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి వరుసగా ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయిన సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు ప్రతి సంవత్సరము కూడా కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు రావడం పట్ల పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆగస్టు 3న జిల్లాస్థాయి యోగాసన పోటీలు



**శ్రీకాకుళం టౌన్, జూలై 17, మేజర్‌న్యూస్:** నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగాసన పోటీలు ఆగస్టు 3న నరసన్నపేటలో నిర్వహించనున్నట్లు ఎన్‌వైఎస్ఎఫ్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. విశాఖ-ఏ కాలనీలో ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రస్తుత కాలంలో యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. జిల్లాస్థాయిలో అన్ని కేటగిరీల్లో ఉన్న యోగా సాధకులు ఆరోజు ఉదయం 7 గంటలకు హాజరుకావాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొంక్యాన మురళీధర్, అర్చన, కార్యదర్శి తంగిస్వాతి, కోశాధికారి చౌదరి శ్రీనివాస్, దుంపల చిన్నబాబు, రమ్య, జీవిత, పాండ్రంకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్.రావత్



**అరకులోయ, జూలై 17, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతాల్లో సేంద్రీయ (ఆర్గానిక్)వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ)ఎస్.ఎస్.రావత్ పేర్కొన్నారు.వ్యవసాయ రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించడంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో ఆయన ప్రత్యేకంగా గురువారం సమావేశమయ్యారు. మండలంలోని పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో వ్యవసాయం,ఉద్యానవనం, పట్టుపరిశ్రమ,మత్స్యశాఖ, పశు సంవర్ధకశాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మార్కెటింగ్శాఖ,కాఫీ తదితర ప్రభుత్వశాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గిరిజన రైతులు ఆర్గానిక్ పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా అధికారులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఏజెన్సీలో సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని సాధించేందుకు,అదేవిధంగా గిరిజన రైతుల అభివృద్ధికి మేధో మదనం చేయాలని ఆయన చెప్పారు.వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు.రాబోయే మూడేళ్లలో ప్రణాళికలు అమలు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో దేశంలో ఎక్కడా లేని వనరులు ఉన్నాయని,ఆ వనరులను సద్వినియోగం చేసుకొని గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఏజెన్సీలో పండ్ల తోటల పెంపకాన్ని విస్తృత పరచాలని, గిరిజన రైతులు కాయకష్టం చేసి పండించే పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్.రావత్ అన్నారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,సమ్మున్నతి ఫౌండేషన్ చైర్మన్ పర్వేష్ శర్మ, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్గానిక్ కాఫీ, మిరియాల సాగు, గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధి, ఆదాయం,గిట్టుబాటు ధరలపై వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ఉన్నతాధికారులు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు తెలియజేశారు. అంతకుముందు ఐ సి డి ఎస్ అరకులోయ ప్రాజెక్టు సిబ్బంది ప్రత్యేకంగా తయారు చేసిన బలవర్ధకమైన పిండి పదార్థాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు రుచి చూసి అభినందించారు.ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారిగా వ్యవహరిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం. జె.అభిషేక్ గౌడ,అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, రంపచోడవరం,చింతూరు ఐటిడి ఏపీవోలు కె. సింహాచలం,అపూర్వ భరత్, పాడేరు ఐటిడిఏ సహాయ పీవో ఎం.వెంకటేశ్వరరావు,డిఎవో ఎస్ బి ఎస్.నంద్,డిసిటిఓ ఎ. రమేష్ కుమార్ రావు, డిఆర్డిఏ పిడి వి.మురళి,జిల్లా సెరికల్చర్ అధికారి అప్పారావు,ఎల్డిఎం. మాతు నాయుడు,పీఎంయు పిఓ రామ్ గోపాల్,స్పెసమ్ బోర్డు సీనియర్ ఫీల్డ్ అధికారి బి.కళ్యాణి,కాఫీ బోర్డు అధికారి రమేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి,అంగన్వాడి కార్యకర్తలు ఎల్బీ.లక్ష్మి,గంగాభవాని, ఐసిడిఎస్ సిబ్బంది స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

### చింతపల్లి సర్పంచ్ పుష్పలత



**చింతపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** మంచినీటి ట్యాంకు నిర్మించి, మల్లవరం గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు చింతపల్లి పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు త్రాగునీరు బురదగా మారడం వల్ల మల్లవరం గ్రామస్తులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసి మల్లవరం గ్రామాన్ని సందర్శించినట్లు ఆమె తెలిపారు.ఊటగెడ్డలో నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి వెంటనే స్థానిక గ్రామీణ నీటిపారుదల శాఖ డీ ఈ కరుణ, జే ఈ స్వర్ణలత ల దృష్టికి తీసుకువెళ్లి గతంలో టెండర్ అయిన త్రాగునీటి ట్యాంకును నిర్మించ వలసిందిగా కోరారు, ఇందులో భాగంగా గురువారం గ్రామీణ నీటిపారుదల శాఖ డి ఈ, జేఈ లతో కలిసి మల్లవరం వెళ్లి, ట్యాంక్ నిర్మాణం నిమిత్తం స్థల పరిశీలన చేయడం జరిగిందని, అతి త్వరలో త్రాగునీటి ట్యాంకు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అధికారులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## బదిలీ ఉద్యోగులకు వీడ్కోలు



**అరకులోయ, జూలై 17, మేజర్‌న్యూస్:** ఇటీవల బదిలీ అయిన మండలంలోని గన్నెల గ్రామ సచివాలయ ఉద్యోగులకు గిరిజన ప్రజా ప్రతినిధులు, పెసా కమిటీ నిర్వాహకులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలంతా కలిసి వీడ్కోలు పలికారు.సాధారణ బదిలీల్లో భాగంగా ప్రభుత్వం గన్నెల గ్రామ సచివాలయ సిబ్బందిలో కొందరిని బదిలీలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో బదిలీలైన గ్రామ సచివాలయ సిబ్బందికి గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలుకుతూ విందు ఏర్పాటు చేశారు.గన్నెల పంచాయతీ సర్పంచ్ బి.బి.బొజ్జ,ఉప సర్పంచ్ చిన్నారావు,ఎంపీటీసీ బి.లలిత,పెసా కమిటీ నాయకులు సంతోష్ కుమార్, రమేష్ కుమార్,గురుమూర్తి, రామస్వామి చేతుల మీదుగా బదిలీ అయిన ఉద్యోగులకు చిరు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నెల పంచాయతీ సెక్రటరీ రాజేంద్ర, డి ఏ కృష్ణ,వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యారావు,మహిళా పోలీస్ వసంత,ఇంజనీరింగ్ ఆశిష్, సర్వేయర్ రవితేజ,వెటర్నరీ సంజీవరావు,అగ్రికల్చర్ ప్రభాకర్,వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు భగవాన్,గురు, నాగులు,సుంకర,వసీన్ కుమార్,శెట్టి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్.



**చింతపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ సూచించినట్లు, ఆ పార్టీ చింతపల్లి, జి కే వీధి నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన ఆయనను, ఆ పార్టీ చింతపల్లి, జీకే వీధి మండలాల నాయకులు విశాఖలోని పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్రా లలో కూటమి ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అదే క్రమంలో మన్య ప్రాంతంలో బీ జే పీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనను కలిసిన వారిలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బాలయ్య పడాల్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాస రావు, ఓ బి సి అల్లూరి జిల్లా అధ్యక్షుడు కాకరపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మన్య ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు..

## సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ప్రాముఖ్యత



**చింతపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తు లకు చాలా ప్రాముఖ్యత ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు బాల హుస్సేన్ రెడ్డి, సందీప్ లు అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి లో ఆచార్య రంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆర్ ఏ ఆర్ ఎస్) వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సేంద్రీయ వ్యవ సాయాన్ని మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గడపరాయి గ్రామంలో సేంద్రియ వ్యవ సాయం చేస్తున్న కోర్ర డేవిడ్, కొర్ర నాగేశ్వరరావు అనే రైతులను కలిసి, రైతుల పొలాలను సంద ర్శించి, వారి చేత వరి నారు మడులు తయారు చేయించి,అలాగే బీజామృతం తో నారు శుద్ధి చేయించి వరి పంట వేయిం చడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణం మార్పులలో సేంద్రియ వ్యవ సాయం అనేది చాలా ప్రాము ఖ్యత కలిగి ఉందని, దానివల్ల మన భూమి, పంటలు, ఆరోగ్యమే కాకుండా ప్రకృతి లో జరిగే వడ గాలులు, ఉపద్రవాలు (తుఫాను) వంటివి వచ్చిన సరే పంటలు పాడవకుండా తట్టుకొనే శక్తి స్వభావం కలిగి ఉంటుందని రైతులకు సూచించారు. పచ్చి రొట్ట విత్తనాలు వేసుకొన్న రైతులు 40-50 రోజుల మధ్యలో పొలంలోనే కలియ దున్నుకోవాలని చెప్పారు. డిపార్ట్మెంట్ అఫ్ అగ్రికల్చర్ (ఏ పి సిఎన్ఎఫ్ ఆర్వైఎస్ఎస్) సిబ్బంది చింతపల్లి మండలు ఇంచార్జ్ కొర్ర మోహన్ మాట్లాడుతూ రైతులు వేసు కొనే విత్తనాలు నాణ్యమైన విత్తనం మాత్రమే ఎంపిక చేసుకొని బీజామృతం తో విత్తన శుద్ధి చేసుకొని వేసుకొంటే విత్తనం లో ఉండే చీడ పీడల వంటివి ముందు గానే అరికట్టవచ్చని తద్వారా విత్తనాలు మొలక శాతం పెరుగుతుందనీ రైతులకు వివరించారు..

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉచిత శిక్షణ

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వ ఆర్ ఎ యం పి పథకం ద్వారా ఉచితంగా 20 రోజుల ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఈ ఎస్ డి పి) శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.కె.పి. ప్రసాద్ తెలిపారు. ఈ శిక్ష ణ ట్రీడ్జ్ ఐటిసంస్థ ద్వా రా నిర్వహించబడుతుందని, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రాజెక్ట్ తయారీ విధానం, మార్కెట్ అవగాహన, ప్రభుత్వ పథకాలపై సమాచారంతో పాటు శిక్షణ అనంతరం ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన సర్టిఫికెట్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన వారు 18 నుండి 58 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం తీసుకొని తేది 19వ తేదీ శనివారం ఉదయం 10.గంటలకు మన్నా స్కూల్ (పాయకరావుపేట), తుఫాను బిల్డింగ్ (రాంబిల్లి), కమ్యూనిటీ సెంటర్ (ఎస్.సి.కాలనీ, అసకపల్లి), సత్యం కంప్యూటర్ సెంటర్ (చోడవరం) వారి పరిధి కేంద్రాల్లో హాజరుకావాలని అన్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని వివరించారు. వివరాలకు 9951447776, 6305128811 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినియోగించు కోవాలని కోరారు.

## డాక్టరేట్ చంద్రశేఖర్‌కు అభినందనలు వెల్లువ



**ఆమదాలవలస, జూలై 17, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న రసాయన శాస్త్ర అధ్యాపకులు రౌతు చంద్రశేఖర్ కు రసాయన శాస్త్రంలో డాక్టరేట్ అవార్డు రావడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల నుంచి అధ్యాపకునికి డాక్టర్ అవార్డు రావడంపై గురువారం అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అవార్డు కళాశాలకు రావడం ఎంతో ఆనందాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సత్యనారాయణ రావు తెలిపారు. విశాఖపట్నంలో గల గీతం విశ్వవిద్యాలయం ద్వారా "స్టడీస్ ఆన్ గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఇన్ నార్త్ కోస్టల్ ఏరియాస్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ " అనే అంశంపై చేసిన విస్తృత పరిశోధనకు గాను డాక్టరేట్ ను ప్రకటించింది అని తెలిపారు. ఈ పరిశోధనకు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎల్. వైకుంఠరావు గైడ్ గా వ్యవహరించారు.

ఇందుకోసం గత కొన్ని సంవత్సరాలుగా శ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీర ప్రాంతాల్లో గల గ్రామాల్లో వాటర్ శాంపుల్స్ సేకరించి, వాటిపై పరిశోధనలు నిర్వహించారు. సుమారు 23 ఏళ్లుగా శ్రీకాకుళంలో ప్రభుత్వ డిగ్రీ( ఆర్ట్స్ ) కళాశాల, నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రసాయన శాస్త్ర అధ్యాపకునిగా గతంలో పనిచేశారు. వేలాదిమంది విద్యార్థుల వద్ద గురు స్థానంలో పలు గౌరవాలను పొందారు. చంద్రశేఖర్ కు అవార్డు లభించడం పట్ల తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. భోధన వృత్తిలో కొనసాగే అధ్యాపకులు, తాము బోధించే సబ్జెక్ట్ పట్ల లోతైన పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపల్ అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లా తీర ప్రాంత గ్రామాల్లో భూగర్భ జలాలు, వాటి వినియోగం వలన ప్రజలకు కలిగే లాభ నష్టాలు వంటి అంశంపై సమగ్రమైన పరిశోధనలు నిర్వహించడం అత్యంత ఆవశ్యకం అన్నారు. సన్మాన గ్రహీత చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పరిశోధన ప్రకారం శ్రీకాకుళం తీర ప్రాంతాల్లో భూగర్భజలాన్ని ఉప్పునీటి మిళితం (90 శాతం) మరియు పరిశ్రమల మలినాలు తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి అని పేర్కొన్నారు.

తాగుదల మరియు సాగుకు అనర్హమైన నీటి నమూనాలు సుమారు 40 శాతం ఉన్నట్టు నిర్ధారణ అయింది, దీనికి ప్రధాన కారణాలు అధిక ఉప్పుతనం, భారతత్త్వ లోహాల మోతాదు మరియు రసాయన లక్షణాల అసమతుల్యత. భవిష్యత్‌లో భూగర్భజలాన్ని రక్షించేందుకు నిరంతర పర్యవేక్షణ, ప్రాదేశిక స్థాయిలో నివారణ చర్యలు మరియు ప్రజలకు అవగాహన పెంపొందించడం అత్యవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామారావు, ఐ క్యూ ఎ సి సమన్వయకర్త డాక్టర్ డి. పైడితల్లి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీ బి శ్రీనివాసరావు, పి సీతారామ్, వి అచ్యుతరావు, టి కాశీరత్నం, డి మహేశ్వరి, పి శ్రీనివాస్, ఆర్.చంద్రశేఖర్, శ్రీరామ్, విప్లవ కుమార్, అమ్మజమ్మ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశం ఎమ్మెల్యేలకు ప్రజాశ్రేయస్సు కన్న వ్యాపారమే మిన్న



**కొత్తూరు, జులై 17, మేజర్‌న్యూస్:** ప్రజా శ్రేయస్సు కన్న ఎమ్మెల్యే కు వ్యాపారమే మిన్నని , పాతపట్నం మాజీ ఎమ్మెల్యే మరియు వైసీపీ పార్టీ క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డి శాంతి తీవ్ర స్థాయి లో ద్వాజమెత్తారు. మండల కేంద్రమైన కొత్తూరు లో గురువారం ప్రైవేట్ కళ్యాణమండపంలో పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ విధంగా అన్నారు. ఎమ్మెల్యే తన కార్యాలయం వ్యాపార కేంద్రంగా మార్చివేసి ప్రజా సంక్షేమం విస్మరించారని ఆమె ఆరోపించారు. కొత్తూరు మండలం నుండి నిభందనలకు వ్యతిరేకంగా ఇసుకను ఒడిశా కు అక్రమంగా తరలిస్తున్నారని, వైన్ షాపులు వ్యాపారం, జానవాసాల మధ్య నడుపుతున్న బ్రాందీ షాపులు ఎత్తి వేయాలని ప్రజలు ఆందోళన చేస్తున్న పట్టించు కోవడం లేదని ఆమె సమావేశం లో విమర్శించారు. ఎమ్మెల్యే అక్రమాలు గ్రామాల్లోనికి తీసుకొని వెళ్లి ప్రజలకు వివరించాలని ఆమె నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రైతుల అభివృద్ధి కి జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు , ఎరువులు, పురుగు మందులు సరైన సమయం సక్రమంగా సరఫరా చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వంలో చేపట్టిన దాఖలాలు లేవని అన్నారు. కూటమి అధికారం లోనికి వచ్చిన వెంటనే రాష్ట్రం లో ఎక్కడకు వెళ్ళినా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పి మహిళలకు బాబు మోసం చేశారని ఆరోపించారు.ఆడపిల్లలు, విద్యార్థులు, రైతులు, మహిళలు ప్రతివర్గానికి బాబు మోసం చేశాడని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం పోరాడే పార్టీ వైసీపీనేనని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, యంపిపి సవర సావిత్రి, జడ్పిటిసి కామక భాగ్యవతి, టంకాల రమణారావు, యల్ యన్ పేట యంపిపి రెడ్డి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స విష్ణు, సర్పంచ్ లు సాధుబాబు, ఆగతముడి రంజిత్ ద ర్మారావు, బాలకృష్ణ, గంధవరపు నాగేంద్ర, పాల్గొన్నారు. నిమ్మగడ్డ కృష్ణమూర్తి, ఆగతముడి తదితరులు పాల్గొన్నారు.

## పోలాకి పిఏసిఎస్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ...

### - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



**పోలాకి, జూలై 17, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ ఛైర్మన్ గా భైరి భాస్కరరావు డైరెక్టర్లుగా పూజారి లచ్చన్న ,తార రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షల మేరకు రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు , రాష్ట్ర బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ,సూరపు నారాయణదాసు, తమ్మినేని భూషణ్ మెండ రాంబాబు , గొద్దు చిట్టిబాబు , తెలుగు నాగేశ్వరరావు,డోల ప్రసాద్ రావు ,నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండల పార్టీ అధ్యక్షులు, శిమ్మ చంద్రశేఖర్ , మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కత్తిరి వెంకటరమణ ,వెలమల రాజేంద్ర నాయుడు,సారవకోట, చల్లవానిపేట, అల్లాడ పిఏసిఎస్ ఛైర్మన్లు,సురవరపు తిరుపతిరావు , దుంగ స్వామిబాబు ,వెలమల చంద్రబూషణ్ రావు మరియు సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు డీసీసీబీ బ్యాంకు సీఈఓ,డీజీయమ్ , సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటెన్స్ స్కూల్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ లేదు





**పాతపట్నం, జూలై 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలంలో స్థానిక సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం విద్యార్థులకు స్కూలుకు వచ్చే సమయంలో అలాగే సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో రహదారికి ఆనుకుని ఉన్న గేటు గుండా విడిచిపెట్టడంతో అటు రహదారిపై ఆటోలు బస్సులు ద్విచక్ర వాహనాలతో నిత్యం రద్దీగా ఉన్న పాతపట్నం రహదారి విద్యార్థులను రాకపోకలతో విద్యార్థులకు తీసుకువెళ్లే తల్లిదండ్రుల వాహనాలతో మరి రద్దీగా ఉంటుంది. ఈ సెంటెన్స్ స్కూల్ కు వెనక పక్క వేరే గేటు ఉండగా దానిని మూసేసి వారి యొక్క పబ్లిసిటీ కోసం రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని, తద్వారా స్కూల్ వద్ద పలు ప్రమాదాలు జరిగి అటు విద్యార్థులకు ఇటు వాహన చోదకులు నాన్న ఇబ్బందులు గురవుతున్నామని స్థానిక ప్రజలు వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా చేస్తారని పాతపట్నం ప్రజలు అలాగే వాహనదారులు కోరుతున్నారు.

## శివాజీ నగర్‌లో మహా అన్నదానం



**ఆరిలోవ, జూలై 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శివాజీ నగర్ లో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవలో భాగంగా రెండో వారం సుమారు 3 వేల మందికి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, సభ్యులు అప్పారావు మధు అమృతరావు, సత్యనారాయణ, గణేష్, అశోక్, శివాజీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలు సృష్టించి

### భూమి ఆమ్మిన కేసులో ఇద్దరు అరెస్ట్



**మధురవాడ, జూలై 17, మేజర్‌న్యూస్:** పిఎం పాలెం, నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి భూమిని అమ్మిన కేసులో ఇద్దరినీ అరెస్టు చేసిన పిఎం పాలెం పోలీసులు. ఏసిపి అప్పల రాజు మాట్లాడుతూ, ఈ నెల 12 న పిఎం పాలెం పోలీస్ స్టేషన్ వాడుకుల మణి కుమారి ప్రసాదరావు ఒక ఫిర్యాదు ఇచ్చారు. విశాఖ మల్కాపురం నివాసం ఉంటున్న ప్రసాద్ రావు కుటుంబం ఉద్యోగ రీత్యా వేరే దేశం అయిన ఖాతార్ కి వెళ్ళారు. జూన్ జులై సమయంలో విశాఖ లో ఎక్కడైనా సరే సైట్ కొనాలి అని సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏజ్జల శ్రీనివాస్ అలియాస్ దుబాయ్ శ్రీను, స్నేహితుడిని తో కలిసి ఇతర దేశాల్లో ఉన్న వారికి వారి సొంత ఉర్లల్లో సైట్లు కొనిపిస్తున్నామని చెప్పారు. మధురవాడ లో టీచర్స్ లె అవుట్ లో మంచి సైట్ ఉంది అని చెప్పారు.. ఐతే ప్రసాద్ కు అనుమానం వచ్చి స్థలానికి సంబంధించిన వివరాలు అడుగగా ఇది మా సొంత స్థలం అని చెప్పసాగారు. మేమే వారసులుగా తప్పుడు పత్రాలు సృష్టించారు. మూడు సైట్లు కలిపి 6 భాగాలుగా చేసి అందులో ఒక భాగమైన 151 గజాలు అమ్మసాగారు. సుమారు 54 లక్షలు మూడు నెలలో దాఫ దఫాలుగా వేశారు. ఐతే కొన్నాళ్ళకి మధురవాడ వచ్చిన ప్రసాద్ కుటుంబం సైట్ చూడటానికి వచ్చారు. ఐతే ఈ దుబాయ్ శ్రీను కు సాయి ప్రియ గార్డెన్స్ లో ఒక సంస్థను కూడా నడుపుతున్నారు. ఇకమీదట ఎవ్వరైనా సరే స్థలం కొనాలని అనుకుంటే పూర్తిగా స్థలానికి సంబంధించి వివరాలు తెలుసుకోవలసిందిగా కోరుతున్నారు.

# హామీలు ఇచ్చి ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం



**- హామీలను నెరవేర్చని చంద్రబాబు సిగ్గుపడాలి**
**- హామీలు పై ప్రశ్నిస్తే ఎదురు దాడులా**
**- మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపాటు**

**పలాస, జూలై 17, మేజర్‌న్యూస్:** అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను కూటమి ప్రభుత్వం మోసగించిందని ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం చంద్రబాబు సిగ్గుపడాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. పలాస మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం కాశీబుగ్గలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యాడాదిన్నర కాలం గడిచినప్పటికీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని పైగా తాను ఎన్నికల్లో హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసేసామని ఎవరైనా అమలు కాలేదని ప్రశ్నిస్తే వారి భరతం పడతామని ఎదురు దాడి చేస్తున్నారని ఇంతకన్నా దిగజారుడు రాజకీయాలు ఎక్కడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయాలు చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యమని అన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్య పరచాలని, ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని మాజీ మంత్రి అన్నారు. పలాస మండల అధ్యక్షులు దువ్వాడ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హనుమంతు వెంకట్రావు దొర, ఉంగ సాయి కృష్ణ, పైల చిట్టిబాబు, బత్తిన హేమేశ్వరరావు,బమ్మిడి దుర్యోధన,డొక్కరి దానయ్య యాదవ్,కొర్ల మురళీకృష్ణ చౌదరి,గొండు మోహనరావు,తలగాన శ్రీరాములు, కొర్ల సంతోష్, బొడ్డు సుధాకర్, సవర మోహన్, మామిడి వీరరాజు, జినగ సీతారాం, వంకల షణ్ముఖరావు,జామి రామారావు,సవర లక్ష్మణ్,పోతనపల్లి మాధవరావు తదితరులతో పాటు పలాస మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29న రైవాడ ద్వారా సాగు నీరు విడుదల

**- ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు**



**దేవరాపల్లి, జులై 17, మేజర్‌న్యూస్:** ఈనెల 29న ఖరీఫ్ సాగునీటి అవసరాలకు రైవాడ జలాశయ నీటిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా విడుదల చేస్తామని జలాశయ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు తెలిపారు. ఈ మేరకు జలాశయ అతిథి గృహ ఆవరణలో నీటి సంఘాల సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. వారంతా నీటిని ఈనెల 29న విడుదల చేయాలని అధికారులను కోరారు. ప్రస్తుతం నీటిమట్టం 111.30 మీటర్లు ఉందని, ఖరీఫ్ కు ఇవ్వడానికి నీరు పుష్కలంగా ఉన్నందున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటిని విడుదల చేస్తామని డిఈఈ సత్యం నాయుడు తెలిపారు. నీటి సంఘాల సభ్యులు వారి పరిధిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో చోడవరం సబ్ డివిజన్ డిఈ వేణుగోపాలరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు,నీటి సంఘాల సభ్యులు రెడ్డి శ్రీను, కొమార బాబురావు, అవుగడ్డ కోటిపల్లి నాయుడు,దొగ్గ దేముడునాయుడు, పెనగంటి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ పీఎల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన ఫ్లిప్‌కార్ట్

**విశాఖపట్నం, జులై 17, మేజర్‌న్యూస్:** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఇటీవల విక్రేతల కోసం తమ తాజా ఆవిష్కరణ, 'ఇప్పుడు ప్రకటనలివ్వండి, తరువాత చెల్లించండి'(ఏఎన్ పిఎల్)ని విడుదల చేసింది. ఇది విక్రేతలు డిజిటల్ ప్రకటనల శక్తిని ఉపయోగించుకునే విధానాన్ని పునర్నిర్మిస్తున్న ఒక మార్గదర్శక కార్యక్రమం. ఏఎన్ పిఎల్ విక్రేతలు ఎటువంటి ముందస్తు ఆర్థిక నిబద్ధత లేకుండా ప్రకటనల ప్రచారాలను చేయడానికి ఇది అవకాశం కల్పిస్తుంది. వీక్షణతను పెంచడానికి, చేరువ చేయడానికి మరియు వ్యూహాత్మక ప్రకటన నియామకాల ద్వారా వ్యాపార వృద్ధిని చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ పరివర్తనాత్మక చర్య అన్ని పరిమాణాల వ్యాపారాలు వృద్ధిని వేగవంతం చేయడానికి మరియు పెరుగుతున్న డైనమిక్ డిజిటల్ రిటైల్ ల్యాండ్‌స్కేప్‌లో మరింత ప్రభావవంతంగా పాల్గొనడానికి మార్గం సుగమం చేస్తుంది.

ప్రాప్యత మరియు నమ్మకాన్ని పెంచడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం ఎటువంటి వడ్డీ, జాయినింగ్ ఫీజులు, జరిమానాలు మరియు రహస్య ఛార్జీలు లేకుండా వస్తుంది. ప్రకటన తరువాత వచ్చే నెల ప్రారంభంలో ఫ్లిప్‌కార్ట్‌లో విక్రేత సంపాదన నుండి ప్రకటనల ఖర్చు సజావుగా తీసివేయబడుతుంది. ఉత్పత్తి జాబితా ప్రకటనలు (పిఎల్‌ఏ ), ఉత్పత్తి సందర్భోచిత ప్రకటనలు (పిసిఏ) మరియు సిఫార్సు చేయబడిన ప్రచార రకాలు వంటి విస్తృత శ్రేణి ఫార్మాట్‌లకు మద్దతు ఇచ్చే ఫ్లిప్‌కార్ట్ ప్రకటనల పోర్టల్ ద్వారా ప్రచార పనితీరు మరియు బిల్లింగ్‌లో రియల్ టైమ్ విజిబిలిటీ నుండి విక్రేతలు ప్రయోజనం పొందుతారు. ఇది వారికి తెలివిగా, డేటా ఆధారిత ప్రకటన నిర్ణయాలు తీసుకోవడానికి అధికారం ఇస్తుంది. ఇప్పటికే 24,000 కంటే ఎక్కువ మంది విక్రేతలచే విశ్వసించబడిన ఫ్లిప్‌కార్ట్ యొక్క ఏఎన్ పిఎల్, విక్రేతలు డిజిటల్ ప్రకటనలను ఎలా యాక్సెస్ చేస్తారో పునర్నిర్వచించే లైన్ ఆఫ్ క్రెడిట్ ఆధారిత ఫైనాన్సింగ్ మోడల్‌ను పరిచయం చేసింది.

## శర వేగంతో శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణం

**– ఆధ్యాత్మిక కేంద్రంగా మారానున్న సంతబొమ్మాళి**



**సంతబొమ్మాళి, జులై 17, మేజర్‌న్యూస్:** మండలకేంద్రం సంతబొమ్మాళి నిర్మాణం చేపట్టిన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణం దాతలు సహకారం తో శర వేగంగా జరుగుతుంది. స్థానిక గోదావరి పోలమ్మ, పంచముఖాంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణంలో ఆదిత్యుని ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు సంఖల్పించారు. ఈ మేరకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్చి 31న ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు.అలాగే ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతానని మంత్రి అప్పట్లో ప్రకటించారు.ఇదిలా ఉండగా ఆలయం నిర్మాణానికి కొంతమంది యువత శ్రీ సూర్య మారుతీ సేవా సంఘంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ కూడా చేయించారు.ఆలయం నిర్మాణానికి దాదాపు 50నుంచి 60లక్షలు ఎస్టిమేట్స్ వ్యయం తో రంగలోకి దిగిన కమిటీ కి పలువురు దాతలు నుంచి ఇప్పటివరకు 6 లక్షలు రూపాయలు వరకు వస్తూ, ధన రూపంలో సమకూరాయి. అయితే నిర్మాణం పనులు దాదాపు 13లక్షలు పైబడి జరిగాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆలయం నిర్మాణం లో ఇప్పటి వరకు భాగస్వాములు అయినవారిలో మిర్తిపాటి రాజేశ్వరి అనే భక్తురాలు రూ. 1.5 లక్షలు విరాళంగా అందించారు. అలాగే పప్పు కృష్ణ రావు 100బస్తాలు సిమెంట్ అందించగా, నారం ఉమారావు తన తాత పాపయ్య జ్ఞాపకార్థం 35వేలు, మాజీ సర్పంచ్ ముద్దపు లచ్చన్న రూ 21వేలు, మాజీ సర్పంచ్ కూచెట్టికాంతారావు 20వేలు, మెండ త్రినాథ్ (సాయిరాం )20వేలు విరాళం గా అందించారు.అలాగే కూచెట్టి కృష్ణ మూర్తి రూ 11వేలు, మద్దిలి మన్మథ రావు, పప్పు మురళి చెరో 10వేలు చొప్పున విరాళం గా ఆలయ కమిటీ కి అందించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పప్పు రాజు మాట్లాడుతూ అరసవిల్లి క్షేత్రం అనుసరించేలా ఆలయం నిర్మాణం చేయడానికి సంకల్పించమన్నారు. అయితే ఇప్పటివరకు 10శాతం నిధులు విరాళం గా వచ్చాయని, ఇంకా దాతలు (భక్తులు) ముందుకొచ్చి పెద్ద మనసుతో ఆలయం నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

## వారం రోజుల్లో బంగారు కుటుంబాల మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తి

**: జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, జులై 17, మేజర్‌న్యూస్:** జిల్లాలో P4 కార్యక్రమంలో భాగంగా వారం రోజుల్లో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఏపీ సచివాలయంలోని ఆయన కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, ప్రజా స్పందన, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలను జారీ చేశారు. మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. ఒక్కో మాసం ఒక్కో నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ మాసంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ రహిత జిల్లాగా డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. మైక్రో ప్లాస్టిక్ తో వచ్చే ఆరోగ్య సమస్యలపై వీధి నాటకాల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా P4 అంశంపై కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ స్పందించారు. జిల్లాలో బంగారు కుటుంబాలు, ఔత్సాహిక మార్గదర్శుల ఎంపిక పూర్తయిందని, వారం రోజుల్లో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ సీఎస్ కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ రమణమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రామారావు, చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, ఏపీఐఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిపై సమగ్ర పరిశోధన ప్రారంభిస్తాం

**నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ**

**ప్రొపసర్ ప్రవీణ్ కుమార్ రాయ్**



**పలాస, జూలై 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస ఉద్దానం ప్రాంతంలో ఎక్కువుగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని,ఈ వ్యాధులపై తమ బృందం సమగ్ర పరిశోధన ప్రారంభిస్తామని నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ ప్రొఫసర్ ప్రవీణ్ కుమార్ రాయ్ అన్నారు.విశాఖ కెజిహెచ్ నెఫ్రాలజిస్ట డాక్టర్ రవిరాజ్,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధ్వర్యంలో నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ బృందం పలాస మండలం గొల్లమాకన్నపల్లి గ్రామంతో పాటు పలాస కిడ్నీ ఆసుపత్రిని గురువారం సందర్శించారు. గొల్లమాకన్నపల్లితో పాటు కిడ్ని ఆసుపత్రిలో ఉన్న కిడ్ని రోగులతో ఈ బృందం మాట్లాడి వ్యాధి వివరాలు,ఎన్ని సంవత్సరాల నుంచి ఎన్ని గ్రామాలలో ఈ వ్యాధి విస్తరించి ఉంది. వ్యాధి సమయంలో రోగులు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ రాయ్ విలేకరులతో మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పలువురు నెఫ్రాలజిస్టులు తమ దష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని అన్నారు. ఈ ప్రాంతంలోనే ఎక్కువుగా ఈ వ్యాధి రావడానికి గల కారణాలు కనుగొన గలిగితే సమస్యను సులువుగా పరిష్కరించగలమని అందుకోసం తొందరలోనే తమ పరిశోధన తమ బృందంతో కలసి ప్రారంభిస్తామన్నారు. విశాఖ కెజిహెచ్ నెఫ్రాలజిస్ట డాక్టర్ రవిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న కిడ్ని వ్యాధికి గల కారణాలు కనుగొనడం కష్టతరంగా మారిందన్నారు.అయితే తాగునీరు కూడా ఒక కారణం కావచ్చని 2014 – 18 సంవత్సరంలో ఎన్టీఆర్ సుజలస్రవంతి ద్వారా ప్రభుత్వం శుద్ధజలాలను అందించడం జరిగిందన్నారు. అలాగే డయాలసిస్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలోనే ఎక్కువుగా ఈ వ్యాది రావడానికి కారణం ఏమిటి అని పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు బాధ్యతలు అప్పగించారన్నారు. అయితే ఇతర దేశాల నుంచి నెఫ్రాలజిస్ట్ లు సహకారం తీసుకుంటే సమస్యను తొందరగా పరిష్కరించవచ్చనే ఉద్దేశ్యంతో నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెవసర్లను సంప్రదించడం జరిగిందన్నారు.ఈ మేరకు నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ రాయ్ ఇక్కడకు వచ్చి పరిశోదన చేసేందుకు సిద్దపడ్డారన్నారు.ఇకపై ఈ వ్యాదిపై విదేశీ నెఫ్రాలజిస్ట్ లతో పరిశోధన ప్రారంభం కానుందని,దీనికి ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి ఎంతో ఉందన్నారు.

**విదేశీ ప్రొఫెసర్లుతో కిడ్ని వ్యాధిపై పరిశోదన.**

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**

ఉద్దాన ప్రాంతంలో ఎక్కువుగా ఉన్న కిడ్నీ వ్యాధిపై నార్త్ అమెరికా కెర్రిలింగ్ యూనివర్శిటీ ప్రొఫెసర్లు బృందంతో పరిశోధన ప్రారంభమైందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.గతంలో వ్యాధి నివారణకు గత టిడిపి ప్రభుత్వంలో బీజం పడిందని,ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా నీరు అందించడం జరిగిందన్నారు. ప్రొఫెసర్లు ప్రవీణ్ కుమార్ రాయ్,రవిరాజ్ గ్రామాలకు వెళ్లి రోగులతో మాట్లాడి వివరాలు సేకరించారని,తప్పని సరిగా వ్యాధి మూలాలు కనుగొనేందుకు పరిశోధన చేపడతామని,నిభద్ధతతో మాట ఇవ్వడం జరిగిందన్నారు.ఈ వైద్యులు ద్వారా వ్యాధి కారణాలు తెలిసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిడ్నీ ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం రైతుల ఉత్తమ సేవలందించాలి..

**– నరసన్నపేట టిడిపి నాయకులు**



**నరసన్నపేట, జూలై 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం గురువారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ గా ఇసా అప్పారావు, డైరెక్టర్లుగా సరిపల్లి మధు, బండి పాపారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యవర్గ సభ్యులకు నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నేతలు గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణ బాబు, బోయిన సతీష్, ఉన్న పెద్దబాబు, తాళ భక్తుల గోవిందరావు, నరసన్నపేట మండల, పట్టణ టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు ఎల్లవేళలా సేవలందించేందుకు కార్యవర్గం కృషి చేయాలని, రైతు సంక్షేమానికి సహకార అందించాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు.

## పిఎసిఎస్ డైరెక్టర్ మధుకు శ్రీశైన సంఘం శుభాకాంక్షల..

**నరసన్నపేట, జూలై 17, మేజర్‌న్యూస్** నరసన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్(పి.ఏ.సి.ఎస్) డైరెక్టర్ గా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన మాజీ వార్డు మెంబర్, నరిపల్లి మధు, కు నరసన్నపేట శ్రీశయన సంఘం శుభాకాంక్షలు తెలియజేసింది. నియోజకవర్గ శ్రీశయన సంఘం ప్రతినిధి, టి.వి.చంద్రమోహన్ దేవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ శ్రీశయన సంఘానికి ప్రాధాన్యతనిచ్చి, సరపల్లి మధుకు పీఏసి ఎన్ డైరక్టర్గా నియమించినందుకు శ్రీశయన సంఘం తరపున ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. పిఏసిఎన్ డైరక్టర్గా పదవి చేపట్టిన సరిపల్లి మధుకు అభినందనలు తెలిపారు. డైరక్టర్, మధుకు మండల శ్రీశయన సంఘం ప్రతినిధులు, వంజల రామరాజు, కోల రాము, బడ్డు జనార్ధనరావు, దండుపాటి రాధాకృష్ణ, దుబ్బ కోటేశ్వరరావు, డొంకాన మణి, బొంతల సింహాచలం, వంకతాటి దాలిరాజు అభినందనలు తెలియజేశారు .



## ఇంటింటికి తెలుగుదేశం



**కోటబొమ్మాళి, జూలై 17, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు స్థానిక మండల కేంద్రంలో 1,2 వార్డుల్లో స్థానిక టిడిపి నేతలు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటి వెళ్ళి వివరించారు. అలాగే సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ సర్పంచ్ బోయిన శారదమ్మ, తదిరతులు పాల్గొన్నారు.

# 18 కేజీల 750 గ్రాములు గంజాయి స్వాధీనం..



**నరసన్నపేట, జూలై 17, మేజర్‌న్యూస్:** గురువారం 18 కేజీల 750 గ్రాముల గంజాయి నరసన్నపేట మండలం టోల్ ప్లాజా వద్ద స్వాధీనం చేసుకున్నట్లు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు తెలియజేశారు. మడపాం టోల్ ప్లాజా వద్ద నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వాహనం నుండి ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన అజిత్ కుమార్ నాయక్, దేవేంద్ర ప్రధాన్ అనే ఇద్దరు వ్యక్తులు గంజాయితో నిండిన మూడు బ్యాగులతో దిగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా గంజాయిని చెన్నైకి తరలిస్తున్నట్లు తేలింది. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు



**పరవాడ, జూలై 17, మేజర్‌న్యూస్:** స్థానిక తహసిల్దారుగా నాగరాజు గురువారం సాయంత్రం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సాధారణ బదిలీలలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో తాసిల్దార్ గా పనిచేస్తున్న నాగరాజును పరవాడ మండలానికి బదిలీ చేసిన విషయం విధితమే. పరవాడ తాసిల్దారుగా పనిచేసిన అంబేద్కర్ కు రావికత మండలం కు బదిలీ కావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి తాసిల్దార్ నాగరాజు రాక ఆలస్యం కావడంతో ప్రస్తుతం డిప్యూటీ తాసిల్దార్ అరుణ్ కుమార్ తాసిల్దారుగా విధులు నిర్వహించారు. మండలానికి పూర్తిస్థాయి తాసిల్దార్ గా నాగరాజు బాధ్యతలు చేపట్టడంతో మండలంలో పనిచేసే వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం



**పద్మనాభం, జులై 17, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కృష్ణాపురం పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 1 లో మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమ దారులు సుమారు 30 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, తప్పుడు పత్రాలు సృష్టించి, ప్లాట్లుగా విడగొట్టి అమ్మకానికి పెట్టారు. విషయం తెలిసిన స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు సదరు భూమిపై దర్యాప్తు చేసి, ప్రభుత్వ భూమిగా నిర్ధారించి రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వగా రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు రవి ,పార్థసారథి మరియు వీఆర్ఏలు సంఘటన స్థలానికి చేరుకొని ప్లాట్లుగా విడగొట్టి ఫెన్సింగ్ వేసిన, ఫెన్సింగ్ పోల్ లను ధ్వంసం చేసి హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా తహశీల్దార్ కె ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఎవరైనాఆక్రమించినట్లయితే సెక్షన్ 4(1),4(2),4(3) ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ ఏక్ట్ 1982 ప్రకారం సెక్షన్ 183, 186 ,188 భారతీయ శిక్షాస్మృతి ప్రకారం అక్రమణా దారులపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. సుమారు ఈ ప్రభుత్వ భూమి విలువ సెంటు 3 లక్షల నుంచి 3 లక్షల 50 వేల రూపాయలు వరకు ఉంటుందని, 30 సెంట్లు అనగా 90 లక్షల నుంచి కోటి రూపాయలు విలువైన స్థలం అని స్థానికులు వాపోతున్నారు .ఈ కార్యక్రమంలో కృష్ణాపురం రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా విద్యుత్ అంతరాయం

**పద్మనాభం, జులై 17,మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి సింహాచలం నాయుడు తెలియజేసిన వివరాల మేరకు శుక్రవారం ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు 11కేవీ లైన్లై మరమ్మతుల నిమిత్తము మరియు లైన్లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట కార్యక్రమం నిమిత్తము ఈ దిగువ ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల చేయబడును. పద్మనాభం మండలం కోరాడ ఫీడర్ పై కోరాడ, గెద్దపేట, భద్రయ్యపేట, లింగన్నపేట, బొత్సపేట, బుడ్డి వలస బి. తాళ్లవలస, అలాగే బోని సబ్ స్టేషన్ పరిధిలో పాండ్రంగి, మునివానిపేట, పద్మనాభం సబ్ స్టేషన్ పరిధిలో లో గంధవరం ఫీడర్ పై. మద్ది, విలాస్కన్ పాలెం, బాందేపురం, తునిపాలెం గ్రామాలకి విద్యుత్ సరఫరా ఉండదు కావున వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

## 12వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా మొల్లి హేమంత్



**ఆరిలోవ, జులై 17, మేజర్ న్యూస్:** తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 12వ వార్డు వైయస్సార్సీపీ అధ్యక్షులుగా మొల్లి హేమంత్ ను పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను గుర్తించి వార్డ్ అధ్యక్షుని పదవి ఇచ్చారని తెలిపారు. నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణికు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వార్డు అధ్యక్షుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని, వార్డులో సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 12వ వార్డులో మరలా వైకాపా జెండా ఎగిరే వరకు కృషి చేస్తానని తెలిపారు.

## బెల్ట్ షాపులపై వరుస దాడులు



**పద్మనాభం, జూలై 17, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ జె సురేష్ తన సిబ్బందితో కలిసి వరుస దాడులు నిర్వహించారు. ఈ వరుస దాడులలో భాగంగా సామయ్యవలస గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కోన గణేష్ నుండి నాలుగు మద్యం బాటిల్స్ ను మరియు కృష్ణాపురం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న అవనాపు ఆదిబాబు నుండి 11 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని, వాళ్లపై కేసు నమోదు చేసినట్లు సిఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, బెల్టు షాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ శ్రీధర్ హెచ్చరించారు.

## భూమిని పునరుద్ధరించండి

- సమస్త జీవులను, నివాస ప్రాంతాలను పరిరక్షించండి
- ఏ జీవి అంతరించినా మానవ మనుగడకే నష్టం
- ఎడారీకరణ నివారణకు కృషి చేయండి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం



**విశాఖపట్నం, జులై 17, మేజర్‌న్యూస్:** భూమిని పునరుద్ధరించండి, కరువు కాటకాల ఏర్పడకుండా కృషి చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. సమత డిగ్రీ కాలేజీలో గురువారం ఉదయం ఎడారీకరణ నివారణ రోజు సందర్భంగా మొక్కలు నాటి, విత్తనాలు ఏరి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవులను , వాటి నివాస ప్రాంతాలను పరిరక్షించండి అని కోరారు. భూగోళం మీద ఏ జీవి అంతరించినా అది మానవ మనుగడకే నష్టం అని వివరించారు. ప్రతి ఒక్కరూ కరువు కాటకాల నివారణకు కృషి చేయండి అని పిలుపునిచ్చారు. సమతా కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎడారీకరణ, కరువుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ప్రస్తుతం నెలకొని ఉంది అన్నారు. భూమి పునరుద్ధరణ యొక్క కీలక పాత్రను ప్రతి ఒకరు అర్థం చేసుకోవాలని కోరారు. ఇంతవరకు శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం భూగోళం మీద మాత్రమే జీవరాశి ఉందని వివరించారు. అందుకే మనం జీవరాశిని కాపాడుకుంటూ ముందుకు అడుగులు వేయాలన్నారు. భూమిని పునరుద్ధరించడం కార్బన్‌ను వేరు చేయడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా శీతోష్ణస్థితి వేడెక్కకుండా కాపాడగలమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, డాక్టర్ రాజేష్, పలువురు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

## బాలియాత్ర అధికారికంగా నిర్వహించాలి..



**జలుమూరు, జూలై 17, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన శ్రీముఖ లింగేశ్వర స్వామి సన్నిధిలో బాలియాత్ర 2025 కార్యనిర్వాహన కమిటీ వారు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ వారిని కలిసి వినతి పత్రము అందజేశారు. బాలి యాత్రను ప్రభుత్వ అధికారిక కార్యక్రమం గా నిర్వహించాలని తెలిపారు. ఆయన చాలా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జిల్లాలో గల ప్రముఖ వ్యక్తులను కలిసి నట్లు కార్యనిర్వాహ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, దువ్వాడ జీవితేజేశ్వరరావు, బొడ్డేపల్లి నేతాజీ మాస్టారు, రిటైర్డ్ఇంజనీరు బసవ వెంకటరమణ,దేవస్థానము అర్చక సంఘం అధ్యక్షులు శేషాద్రి వెంకటాచలం, జనార్ధన, పంచాది నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్కయ్యవలసలో రైతులకు ఎరువులు పంపిణీ



**కోటబొమ్మాళి, జూలై 17, మేజర్‌న్యూస్:** మండలం అక్కయ్యవలస గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు నిర్వహించారు. ఈ సందర్భంగా కలుపు నివారణ పద్ధతులను రైతులకు వివరించారు. రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. రైతులకు వరి సాగులో కలుపు నివారణ అదితర అంశాల గూర్చి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ ఎస్. పద్మజ, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సహకరించాలి..



**జలుమూరు, జూలై 17, మేజర్‌న్యూస్:** బుడితి సబ్ స్టేషన్ 33/11 కేవీ పరిధిలో గల, 11 కేవీ శ్రీముఖలింగం మరియు అందవరం లీడర్స్ పరిధిలో గల చెట్టు కొమ్మలను తొలగించడానికి, మరమ్మత్తుల కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో గల కొమనాపల్లి య లమంచిలి, చెన్నై వలస, అచ్చుతాపురం నగిరి కటకం, సురవరం, బైధిలాపురం, తిమడాలో, అందవవరం, జోగులుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినందుకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ నరసింహ కుమార్, ఏ ఈ వారణాసి వెంకటేశ్వరరావు కోరారు.

## 319 పశువులకు ఉచిత ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు



**కోటబొమ్మాళి, జూలై 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జూల్కై 10వ తారీఖు నుండి జూల్కై 31వ తారీఖు వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని .దీనిలో భాగంగా కోటబొమ్మాళి మండలములో 12000 డోసులు సిద్ధంగా ఉన్నాయని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన రామయ్యపేట, బావాజీ పేట, యరకయ్యపేట గ్రామాలలో సుమారు 319 పశువులకు ఉచితంగా టీకాలు వేయటం జరిగిందన్నారు. వ్యాధి పడిన పశువులలో 104లు నుండి 106 డిగ్రీల వరకు జ్వరంతో బాధపడతాయి, కళ్ళ నుంచి నీరు రావడం , ముక్కు, నోటి ద్వారా చొంగలు వస్తాయి. శరీరం అంతటా కణతలు, బొడిపెలు, రక్తం కారే పుండ్లు ఏర్పడి ప్రక్కటెముకులు , కాళ్లు, వెన్నుముక ,పొదుగు, కనురెప్పలు తదితర భాగాలకు వ్యాపిస్తాయి. వీటి ప్రభావం 7 నుండి 12 రోజుల వరకు ఉంటుందన్నారు.మంచి పశువులను వ్యాధి బారిన పడిన పశువుల నుంచి వేరు చేయాలి . పశువైద్యులను సంప్రదించి చికిత్స అందచేయాలి. వ్యాధి తీవ్రతలు బట్టి మందులను వాడాలి. జ్వరం అధికంగా ఉంటే తగిన యాంటీబయాటిక్ , యాంటీ ఇన్ఫమేటరీ ఇంజక్షన్లు ఇవ్వాలి .గుంతలతో కూడిన గాయాలు ఏర్పడితే యాంటీబయాటిక్ తో కూడిన ఆయింట్మెంట్లు వాడాలని ఆయన సూచించారు.

## అడ్డదిడ్డమైన పార్కింగ్‌తో అంబులెన్స్‌లకు తప్పని అవస్థలు

### సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్న స్థానికులు





**చింతపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ఏరియా ఆసుపత్రి సమీపంలో వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడంతో ప్రాణాలు రక్షించే అంబులెన్స్ లకు కూడా అవస్థలు తప్పడం లేదని స్థానికులు అంటున్నారు. చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోనే ఆర్టీసీ బస్సులు ఆగుతుండడం, అదే చోట ప్రైవేటు వాహన దారులు తమ ఇష్టారీతిన వాహనాలను నిలుపుదల చేస్తుండడంతో అంబులెన్స్ లకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం రద్దీగా ఉండే పాత బస్టాండ్ వద్ద ఆసుపత్రి గేటు సమీపంలో వాహనాలను ప్రధాన రహదారిపై అడ్డంగా పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని ప్రయాణికులతో పాటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి పరిసరాల్లో రోజూ జరిగే ఈ రద్దీ కారణంగా అంబులెన్స్‌లు సకాలంలో రోగులను ఆసుపత్రికి చేర్చడంలో జాప్యం జరుగుతోంది. ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాల వద్ద కొనుగోలు చేసేందుకు వచ్చే వారు తమ వాహనాల ను రహదారిపైనే పార్కింగ్ చేయడం వల్ల రహదారి మరింత ఇరుకుగా మారి అత్యవసర వైద్య సేవలు అందించే అంబులెన్స్‌లు గమ్యస్థానానికి చేరుకోవడంలో తీవ్ర అడ్డంకులు ఎదురవు తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్య ఉదయం, సాయంత్రం వేళల్లో మరింత తీవ్రంగా ఉంటోంది. "అంబులెన్స్‌లు సకాలంలో ఆసుపత్రికి చేరుకోలేకపో తున్నాయి. రోడ్డు మీద వాహనాలు అడ్డంగా ఉండటం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ మేరకు అధికారులు దృష్టి సారించి, ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ఈ ప్రాంతీయుల కోరుతున్నారు.

## కేజీహెచ్‌లో ఆధునిక యురాలజీ పరికరాల ప్రారంభోత్సవం



**విశాఖపట్నం, జులై 17, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లో నిన్న (జూలై 16) నూతనంగా సమకూర్చిన అత్యాధునిక యురాలజీ పరికరాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి గారు, ఆంధ్ర మెడికల్ కాలేజ్ (ఏఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 4కే లాపరొస్కోపీ సిస్టమ్స్, థ్యూలియం మరియు హెూల్మియం లేజర్లు, యూరోడైనమిక్స్ యంత్రాలు ఇకపై కేజీహెచ్ యురాలజీ విభాగంలో అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రారంభోత్సవంలో యురాలజీ విభాగాధిపతి డాక్టర్ ఐ.చంద్రశేఖర్, ఇతర యురాలజీ వైద్యులు, అనస్తీషియా శాఖ సిబ్బంది, నర్సింగ్ మరియు ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్నారు. ఈ అత్యాధునిక పరికరాల ద్వారా మూత్రపిండ రాళ్లు, ప్రోస్టేట్, స్ట్రిక్చర్, మూత్రపిండ మార్పిడి మరియు ఇతర శస్త్రచికిత్సలు తక్కువ సమయంలో, తక్కువ కాలం ఆసుపత్రిలో ఉండే విధంగా విజయవంతంగా నిర్వహించవచ్చు. దీని ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఉచిత సేవలును ప్రజలు వినియోగిస్తారు అని ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్‌ను కలిసిన స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు



**గాజువాక, జూలై 17, మేజర్‌న్యూస్:** కలిసిన విశాఖపట్నం హెచ్పీసీఎల్ గెస్ట్ హౌస్ నందు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల రెండు రోజులు పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం విశాఖ నగరంలోని హెచ్పిసిఎల్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.వి రమణ, కార్యదర్శి ఎస్ మోహన్ బాబు, ఉపాధ్యక్షులు మోరి గణేష్, దాసరి పుల్లారావు తదితరులు మెంబర్ ని కలిసి విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తేనే సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు.అందువల్ల కమిషన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించాలని, స్టీల్ ప్లాంట్ లో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎస్సీల సమస్యలు, గత 12 సంవత్సరాల ప్రమోషన్స్ ఇవ్వనందున ప్రస్తుతం స్టీల్ ప్లాంట్లు లో కనీసం చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయి ర్యాంకులో ఎవరూ లేరని కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు. పెండింగ్లో ఉన్న ప్రమోషన్స్ ద్వారా ఎస్సీలకు సముచిత స్థానాలు కల్పించాలని కోరారు. స్టీల్ ప్లాంట్ లో 4500 నుండి 2500 ఎస్సీ ఎస్టీలు మెంబర్స్ తగ్గిపోయారని రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ఎస్సీ ఎస్టీల ఉద్యోగులను రిక్రూట్మెంట్ ద్వారా సమాన స్థాయి తీసుకురావాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న బాధిత జూనియర్ ఆఫీసర్ టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ బ్యాచికి ప్రమోషన్లో ప్రాతినిధ్యం కల్పించాలని, మాన్ పవర్ తగ్గింపులో భాగంగా ఇటీవల కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించిన వారిలో ఎస్సీ ఎస్టీ ఉన్నారని వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కమిషన్ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు . గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ ఎస్టీ కమిషన్ ద్వారా వచ్చిన అనేక సమస్యలను స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కొన్ని పరిష్కరించిన మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు. స్పందించిన కమిషన్ అన్ని విషయాలను యాజమాన్యం అమలు చేసేందుకు మినిట్స్ ద్వారా గతంలో తెలియపరచామని వెంటనే పరిష్కారం చేయకపోతే రివ్యూ మీటింగ్ ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం స్టీల్ ప్లాంట్ ఎస్సీ లైసెన్స్ నల్లి సుందరం, సెల్ ఆఫీసర్ ఎన్ ఎస్ ఆర్ ఎం ప్రసాద్ తదితరులు మర్యాదపూర్వకంగా కమిషన్ మెంబర్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉండాలి



**చీపురుపల్లి జూలై 17 మేజర్ న్యూస్:** బూత్ స్థాయి అధికారులు ఎన్నికల విధుల్లో బాధ్యతగా ఉండాలని తహసీల్దార్ డి ధర్మ రాజు అన్నారు. కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెం.15 చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గములో గల అందరు బూతు స్థాయి అధికారులకు 9 నుండి 17 వరకు దశలవారీగా 50 మంది చొప్పున బిఎల్వో విధుల పై శిక్షణ ఇవ్వడం జరగుతుంది. అందులో భాగంగా గురువారం బ్యాచ్ నెం 6 గుర్ల మండల బి.యల్.ఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, సవరణ వంటి జాబితాల తయారీలో నిర్లక్ష్యం చెయ్యకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్ల ఉప తహశీల్దారు వి.నారాయణమ్మ, ఎన్నికల ఉప తహశీల్దారు ఎం హర్షవర్ధిని, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు: జోగారావు




**పార్వతీపురం , జూలై 17, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు చంద్రబాబుఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు దుయ్యబట్టారు. గురువారం పార్వతీపురం లైన్స్ కల్యాణ మండపం లో వై సి పి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు జరిగిన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇప్పుడు సూపర్ సిక్స్ గూర్చి మాట్లాడడానికి లేదన్నట్టుగా చంద్రబాబు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజల్లో చంద్రబాబును నమ్మి మళ్లీ మోసపోయామని ప్రజల్లో భావన మొదలైందని అన్నారు. అధికారం చేపట్టి 13 నెలలు అవుతున్నా తూతూ మంత్రంగా ఒక గ్యాస్ సిలిండర్, అరకొరగా తల్లికి వందనం మినహా చేసింది ఏమీ లేదని గుర్తు చేశారు. ప్రభుత్వ మోసాలను ప్రశ్నిస్తున్న వారిపై రాజ ద్రోహం కేసులు పెడతామంటూ బెదిరించడం కూటమి ప్రభుత్వ ఘనకారంగా పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ఎన్నికల మేనిఫెస్టోలోఇచ్చిన హామీని అమలు చేసే వరకు ప్రతిపక్షంగా పోరాడుతామని అన్నారు. సంక్షేమ పథకాల వారధి సారధి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వచ్చిన ప్రజాదరణ దీనికి ఉదాహరణని చెప్పుకొచ్చారు. వైసిపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు అరాచకాలు గూర్చి ప్రజలకు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజా రాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు నయవంచన చేసిందని, బూటక హామీలతో అధికారంలోకి వచ్చి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందన్నారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గూర్చి ఇంటింటికి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూపు వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అట్న పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి బీసీ సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి



**పార్వతీపురం,జూలై17, మేజర్ న్యూస్ :** హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఆర్.బిఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు.16 వ వార్డులో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర వసతి గృహాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మధ్యకాలంలో విద్యార్థుల్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ప్రబలాయా అని సిక్ రిజిస్టర్ పరిశీలించారు. ఏవిధమైన ఆరోగ్య సమస్యలు తలెత్తాయి,అందజేసిన చికిత్సా,రిఫర్ చేసిన వివరాలు,నివారణ అయిన తేదీలు గమనించారు. ప్రాథమిక చికిత్స నిమిత్తం హాస్టల్ లో ఉంచిన మందులను పరిశీలించారు.విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ సంబంధించిన ఆర్బిఎస్కె కార్డులు తనిఖీ చేశారు.హాస్టల్ లో దోమల మందు స్ప్రేయింగ్ పై ఎప్పుడు చేపట్టారని అడిగి తెలుసుకున్నారు.గదుల్లోకి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు మెష్ లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్,డయేరియా లక్షణాలు వివరించి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరరావు,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,హెల్త్ సిబ్బంది శ్రీరజని,ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో 13 కేజీల గంజాయి పట్టివేత

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)



విశాఖ రైల్వే స్టేషన్ లో వరుస గంజాయి దాడుల పై జీఆర్పీ,ఆర్పీఎఫ్ సంయుక్త తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి.రైల్వే డిఎస్పీ పి రామచందర్ రావు ఆదేశాల మేరకు జిఆర్పి ఇన్స్పె క్టర్ సి హెచ్ ధనంజయనాయుడు ఆద్వర్యం లో జిఆర్పి, ఆర్పిఎఫ్,ఎస్సై ఎస్ రామారావు మరియు జేకే మీనా సిఐపీఎఫ్,ఆర్పీఎఫ్ సిబ్బంది తో కలిసి విశాఖ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం లలో ముమ్మర తనిఖీ ల నేపథ్యంలో గజపతి జిల్లా, ఒడిష రాష్ట్రం కు చెందిన ఏ.1. హేమంత్ జానీ 18 గజపతి జిల్లా, ఒడిష రాష్ట్రం నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్ కు అక్రమముగా తీసుకువస్తున్న 13 కేజీల గంజాయిను అతన వద్ద నుండి పట్టుకున్నారు. 65,000/- విలువగల 13 కేజీల గంజాయి ని సీజ్ చేసి,నిందితుడు ను సబ్-ఇన్స్పెక్టర్ ఎస్ రామారావు కు అప్పగించారు. సబ్-ఇన్స్పెక్టర్ ఎస్ రామారావు అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచినట్లు అలాగే సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీయడంలో విశాఖపట్నం గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు ఆర్పీఫ్ ఫోర్స్ వారు ప్రత్యేక టీం ల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పాటు చేసి, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి మరియు సింహాచలం రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలియజేశారు.

## బయో గ్రామాల లక్ష్యంగా ప్రకృతి వ్యవసాయం సాగాలి



**గరుగుబిల్లి, జూలై 17, మేజర్ న్యూస్:**బయో గ్రామాల లక్ష్యంగా ప్రకృతి వ్యవసాయం సాగాలని రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నా రు.మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయంలో గురు వారం ఉత్తరాంధ్ర రీజినల్ టెక్నికల్ ఆఫీసర్ జి హేమసుందర్ మరియు డి.పి.ఎం ఎ.పి.సి.ఎన్.ఎఫ్ శ్రావణ్ కుమార్ లు డాక్టర్ పారినాయుడు తో ప్రకృతి వ్యవసాయ విస్తరణపై చర్చించారు.ఈసందర్భంగా డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణకు చాలా అవకా శాలు ఉన్న ప్రాంతం మరియు నీతి అయోగ్ వారు మన రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాను ఆస్పిరేషన్ జిల్లాగా గుర్తించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా మొత్తం పూర్తి స్థాయిలో 100% ప్రకృతి వ్యవసాయం అమలు చేయా లని ఇందుకు ఉమ్మడి భాగస్వామ్యం తో పని చేయాలన్నారు.రీజినల్ టెక్నికల్ ఆఫీసర్ జి. హేమసుందర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణలో ఎంతో అనుభవం ఉన్న జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు ఎంతో శ్రమపడి 135 బయో గ్రామాలను తయారు చేశా రని,వాటి ద్వారా ప్రకృతి వ్యవసా యానికి చాలా గుర్తింపు వచ్చిందన్నా రు.ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగాయని, వినియోగదారులకు కూడా అవగా హన కలిగి ఆరోగ్యానికి ప్రకృతి వ్యవ సాయ ఉత్పత్తుల వినియోగం తప్ప నిసరి అని గుర్తించారని ఇది శుభ పరిమాణమని తెలిపారు.బయో గ్రామాలు మళ్ళీ కెమికల్ గ్రామాలుగా మారిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎపిసిఎన్ఎఫ్ కార్యకర్తల మీద ఉందనీ అందరూ దీని కోసం కృషి చేయాలని కోరారు. ఏ పి సి ఎన్ ఎఫ్ జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జట్టు ఎగ్జి క్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడు ప్రేరణతో ఈ ప్రాంతం ప్రకృతి వ్యవ సాయ వనరుల కేంద్రంగా గుర్తింపు తెచ్చుకుందని భవిష్యత్తులో జాతీ య స్థాయి వనరుల కేంద్రంగా ఎదుగుతుందన్నారు.వివిధ పంటల నమూనాలు ఇక్కడ రూపుదిద్దుకున్నాయని, ఇప్పుడు తోటపల్లి గోశాల నిర్మాణంతో బయో రిసోర్స్ సెంటర్ తో పాటుగా నవధాన్యాలతో పశుగ్రాసం పంటల నమూనా, అన్న పూర్ణ పంటల నమూనా, పశుగ్రాసం లో నూతన వరవడి తీసుకు రావడా నికి టి టి డి ఎస్ టి తో కలసి పని చేయడం, ఎకో టూరిజంకు ప్రోత్సాహమివ్వడం ద్వారా ఈ ప్రాంతానికి చాలా మంది పర్యాటకులు వచ్చే అవకాశం కలుగుతుందన్నారు. బయో గ్రామాలుగా జిల్లాలోని అన్ని గ్రామాలను మార్చేందుకు పారి నాయుడు అనుభవం ఉపయోగించుకుంటామని, ఇకపై ఉమ్మడిగా కార్యాచరణ ఏర్పాటు చేసి అమలు చేయాలని నిర్ణయించామన్నారు. ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా బృందానికి గోశాల నిర్మించ బోయే ప్రాంతాన్ని చూపించి వివిధ నిర్మాణ ప్రణాళికల గూర్చి డాక్టర్ పారినాయుడు వివరించారు. ఈకార్యక్రమంలో బడి నుండి పొలం బడికి సిలబస్ కన్సల్టెంట్ టీ శివాజీ, రైతు సాధికార సంస్థ గుంటూరు నుండి వచ్చిన ప్రాజెక్టు మేనేజర్ మన్మోహన్, ఎన్ ఎఫ్ ఏ భానుమతి మరియు కురుపాం మండలం హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎన్ ఎఫ్ ఏ ఝాన్సీరాణి, ఎస్ ఐ ఎఫ్ ఎఫ్ రీసెర్చ్ ఫెలో ఎం దేవిక పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**తహసిల్దారుగా ఆనందరావు బాధ్యతలు స్వీకరణ**



**చింతపల్లి, జూలై 17, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండల తహసీ ల్దారుగా జి. ఆనంద రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతం లో రావికమతం మండలం లో డీ టీ గా విధులు నిర్వహించా రు. ఇటీవల కాలం లో ప్రభు త్వం చేపట్టిన సాధారణ బదిలీలు, పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో పదోన్నతి పై చింతపల్లి తహసిల్దారుగా నియ మితులయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పై దృష్టి సారించి,పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా మండలంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ బాలరాజు దొర, వీఆర్వో పండయ్య, ఆర్ఐ కృష్ణమూర్తి , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.